నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

వరంగల్

1

శుక్రవారం | జూన్ 7, 2024 | www.navatelangana.com

తెలంగాణ ప్రభుత్వ చిహ్నంపై బహిరంగ లేఖ

నవతెలంగాణ-చెన్నారావుపేట

రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చిహ్నాన్ని మారుస్తూ, ఆ స్థానంలో కొత్త చిహ్నం తీసుకోవాలని ప్రకటించడాన్ని మేము స్వాగతిస్తున్నామని మండల ధర్మ సమాజ్ పార్టీ ప్రచార కమిటీ సభ్యులు అల్వాల శ్రీనివాస్ అన్నారు. గురువారం ధర్మ సమాజ్‌వాది ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్‌కు లిఖితపూర్వకమైన నివేదిక సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ పార్టీల నుండి, సంస్థల నుండి కూడా ప్రతిపాదనలు తమ ప్రభుత్వం స్వీకరిస్తుందని తెలుసుకున్నామన్నారు. అందులో భాగంగానే ధర్మ సమాజ్ పార్టీ నుండి కూడా రాష్ట్ర ప్రభుత్వానికి ఒక్క చిహ్నాన్ని ప్రతిపాదిస్తున్నామని



తెలిపారు. ఈ చిన్నంలో గొప్పతనం ప్రపంచంలోనే ప్రసిద్ధిగాంచిన ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పొందిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిహ్నంతో ఉందని దీనిని తెలంగాణ ప్రజలు గర్వించదగ్గ ఎంతో గంభీరమైన విషయం అన్నారు. అగ్రవర్ణాల భూస్వామ్య పాలకవర్గంపై, అణగారిన వర్గాల రాజ్యం కోసం హక్కుల కోసం యుద్ధం చేసిన పండగ సాయన్న, సర్దార్ పాపన్న, సమ్మక్క సారక్క చిత్రాలను కూడా ఈ తెలంగాణ ప్రభుత్వంలో ప్రతిపాదిత చిహ్నం ఉంచిన ఆరు చిత్రాలలో సమాజంలో సమానత్వ భావన, యోధుల పోరాట స్ఫూర్తి కనిపిస్తున్నారు. ఈ చిహ్నాన్ని తెలంగాణ వైభోవపేతమైన సంస్కృతిక వారసత్వానికి ప్రతిక అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివకష్ణ, గుడిశాల స్వామి, పసునూరి సామేలు తదితరులు పాల్గొన్నారు.



విత్తన దుకాణాల్లో తనిఖీలు

టాస్క్‌ఫోర్స్ అధికారుల మెరుపు దాడులు

నవతెలంగాణ-నర్సంపేట

విత్తన దుకాణాలపై టాస్క్‌ఫోర్స్ అధికారులు మెరుపు దాడులు చేశారు. గురువారం పట్టణంలోని పలు విత్తన దుకాణాలపై జిల్లా స్థాయి ట్రాస్క్‌ఫోర్స్ అధికారుల బందం తనిఖీలు చేశారు. విత్తన ప్యాకెట్లనిల్వలు, అమ్మకాలకు సంబంధించి రసీదు బుక్కులను పరిశీలించారు.టాస్క్‌ఫోర్స్ ఏడీఏ నగేష్ మాట్లాడుతూ విత్తన డీలర్లు తూచ తప్పకుండా అమ్మకాలకు సంబంధించి రశీదులను రైతులకు తప్పనిసరిగా ఇవ్వాలని అన్నారు. విత్తనాలను అధిక ధరలకు విక్రయించినట్లయితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఏడీఏ సురేష్, సీడ్ సర్టిఫికెట్ ఆఫీసర్లు వేణు,విజయ్, ఏవో టీ. క్రిష్ణ కుమార్ పాల్గొన్నారు.



మానవ మనుగడకు పర్యావరణమే కీలకం

నవతెలంగాణ-చెన్నారావుపేట

మానవ మనుగడకు పర్యావరణమే అత్యంత కీలకమని దానిని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మండల ఎంపీఓ శ్రీధర్‌రాజ్ అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా పాపయ్యపేట, తిమ్మరాయపాడు, జోజిపేట, జల్లి గ్రామాలలో ఆయన మొక్కలు నాటారు. అనంతరం ఎంపీ ఓ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని ప్లాస్టిక్ నిర్మలనకు కషి చేయాలన్నారు. పర్యావరణ కీలకమని ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని నాటిన మొక్కలను పరిరక్షించాలన్నారు. రక్షించినప్పుడే మనకు మంచి గాలి నీరు అందుతుందని తద్వారా ఆరోగ్యంగా ఉంటామన్నారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ అశోక్ కుమార్, నరసింహ రాములు పాల్గొన్నారు.



గంగాదేవిపల్లిలో మహిళా సంఘాల సభ్యుల సందర్శన

నవతెలంగాణ-గీసుకొండ

మండలంలోని జాతీయ ఆదర్శ గ్రామం గంగదేవిపల్లిని భూపాలపల్లి జిల్లా నుంచి 10గ్రామాల నుండి 15మంది మహిళా సంఘాల లీడర్లు భూపాలపల్లి ఏరియా టీమ్ లీడర్ ఎం సుబ్రహ్మణ్యం, ఇంజనీర్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో సందర్శించారు. అనంతరం వారు అగ్రామంలో జరుగుతున్న అభివద్ధి పనుల గురించి గ్రామ అభివద్ధి కమిటీ అధ్యక్షుడు కుసం రాజమౌళిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాజమౌళి మాట్లాడుతూ మీ గ్రామాల సందర్శించి గ్రామాభివద్ధికి కషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడిది సుశీల, గూడ సరోజన, గ్రామ అభివద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



వ్యాపారులందరూ ట్రేడ్ లైసెన్స్‌ను పొందాలి

నవతెలంగాణ-పర్వతగిరి

ప్రతీ వ్యాపారస్తుడు ట్రేడ్‌లైసెన్స్‌ను విధిగా పొందాలని పర్వతగిరి ఎంపీడీవో మాలోతు శంకర్ తెలిపారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం ట్రేడ్ లైసెన్సులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యాపారస్తులు ప్రతి ఏటా ట్రేడ్ లైసెన్స్ తీసుకుని తమతమ వ్యాపారాలు కొనసాగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ పాక శ్రీనివాస్, సెక్రటరీ రఘు, జి పి సిబ్బంది కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల పెండింగ్ డీఏను మంజూరు చేయాలి

నవతెలంగాణ-చెన్నారావుపేట

ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్ డీఏ మంజూరు చేసి బదిలీ పదోన్నతులపై షెడ్యూల్ విడుదల చేయాలని డెమోక్రటిక్ టీచర్ ఫెడరేషన్ మండల అధ్యక్షుడు ఆంగోతు భద్రయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో డీటీఎఫ్ ఉద్యోగుల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. వేసవి సెలవులు, పార్లమెంట్ ఎన్నికలు, గ్రాడ్యుయేట్ ఉప ఎన్నికలు ముగిసినందున ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను ప్రారంభించాలన్నారు. తొమ్మిదేళ్ళుగా పదోన్నతులు, ఆరేళ్ళుగా బదిలీలు లేక ఉపాధ్యాయులకు, విద్యార్థులకు తీరని నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల పదోన్నతులకు న్యాయపరమైన ఆటంకాలన్ని తొలగిపోయిన గత అక్టోబర్‌లో అర్ధాంతరంగా నిలిపివేసిన బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను విద్యాసంవత్సరం ప్రారంభానికి ముందే పునః ప్రారంభించాలన్నారు. గత అక్టోబర్‌లో బదిలీ అయిన స్కూల్ అసిస్టెంట్స్ అందరినీ రిలీవ్ చేసి నూతన పాఠశాలలకు పంపించాలన్నారు. బదిలీలు, పదోన్నతులను కూడా వెబ్ కౌన్సిలింగ్ ద్వారా వేసవి సెలవుల్లోనే పూర్తి చేయాలని డీటీఎఫ్ తరపున వేడుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో ఉమాశంకర్, కొమురయ్య, రవి, కట్టస్వామి, వీరన్న, నర్సయ్య, వెంకటేశ్వర్లు, మంజుల రాణి, కుమారస్వామి, టి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

'పట్టభద్రుల' ఓట్ల లెక్కింపులో..

కాంగ్రెస్ తీన్మార్ మల్లన్న ముందంజ

18,878 ఆధిక్యం

మూడు రౌండ్లు పూర్తి

25 వేలకుపైగా చెల్లని ఓట్లు

రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపుతో ఫలితం తేలే అవకాశం..



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

నల్గొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గం ఓట్ల లెక్కింపులో మూడు రౌండ్ల అనంతరం కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న 18వేల 878 ఓట్ల ఆధిక్యంతో వున్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలో ఓట్ల లెక్కింపు బుధవారం ప్రారంభమైన విషయం విదితమే. ఈ నియోజకవర్గంలో మొత్తం 3లక్షల 63వేల 839 ఓట్లుండగా, కేవలం 3లక్షల36వేల13 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. రెండోస్థానంలో బిఆర్‌ఎస్ అభ్యర్థి ఎనుగుల రాకేశ్‌రెడ్డి, మూడోస్థానంలో బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి వున్నారు. మొదటి ప్రాధాన్యతా ఓట్లలో 50శాతం ఎవరికీ రాకపోవడంతో రెండో ప్రాధాన్యత ఓట్లను లెక్కిస్తూ ఎలిమినేషన్ ప్రక్రియను గురువారం రాత్రి ప్రారంభించనున్నారు. శుక్రవారం కూడా ఓట్ల లెక్కింపు కొనసాగే అవకాశముంది. మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులోనే సుమారు 25 వేలకుపై ఓట్లు చెల్లకుండా పోవడం గమనార్హం. దీంతో అభ్యర్థులు, అధికారులకు ఉత్కంఠ నెలకొంది.

నల్గొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గం ఉప ఎన్నికలో మొదటి ప్రాధాన్యత ఓట్లతో ఎవరూ గెలిచే పరిస్థితి లేదు. ఈ నియోజకవర్గంలో 52 మంది అభ్యర్థులు పోటీ చేశారు. మే 27న జరిగిన పోలింగ్ అనంతరం బుధవారం నల్గొండ జిల్లా కేంద్రంలో ఓట్ల లెక్కింపును ప్రారంభించారు. ఇక్కడ ప్రధానంగా మూడు పార్టీల మధ్యే పోటీ వుంటుందని భావించినా, స్వతంత్ర అభ్యర్థి అశోక్ గౌడ్ మొదటి ప్రాధాన్యత ఓట్లను గణనీయంగా చీల్చడం గమనార్హం. ఇప్పటి వరకు మూడు రౌండ్ల లెక్కింపు పూర్తి కాగా గురువారం సాయంత్రం 6.00 గంటల నాటికి కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు 1,06,234 ఓట్లు, బిఆర్‌ఎస్ అభ్యర్థి ఎనుగుల రాకేష్‌రెడ్డికి 87,356, బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికి 34,516 ఓట్లు వచ్చాయి. స్వతంత్ర అభ్యర్థి అశోక్ గౌడ్‌కు 27,493 ఓట్లు రావడం గమనార్హం. నాల్గవ రౌండ్ ఓట్లు లెక్కింపు కొనసాగుతుంది. నాల్గవ రౌండ్‌లో 48 వేల ఓట్లను లెక్కించాల్సి వుంది.

18వేల ఆధిక్యంలో తీన్మార్ మల్లన్న

పట్టభద్రుల నియోజకవర్గంలో మూడు రౌండ్ల ఓట్ల లెక్కింపు ముగిసేటప్పటికీ కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న 18 వేల 848 ఓట్ల ఆధిక్యంతో ముందంజలో వున్నారు. ప్రస్తుతం మొదటి ప్రాధాన్యతా ఓట్లను నాల్గో రౌండ్‌లో లెక్కిస్తున్నారు. నాల్గో రౌండ్‌లో 48 వేల ఓట్లను లెక్కించాల్సి వుంది. ఈ లెక్కింపు పూర్తి కావడానికి సుమారు 4-5 గంటల సమయం పట్టే అవకాశముంది. మొదటి ప్రాధాన్యత ఓట్లతో విజేతను నిర్ణయించే అవకాశం లేకపోవడంతో రెండో ప్రాధాన్యతా ఓట్ల లెక్కింపు రాత్రి ప్రారంభించే అవకాశముంది. శుక్రవారం సాయంత్రం వరకు ఓట్ల లెక్కింపు కొనసాగే అవకాశం లేకపోలేదని చెబుతున్నారు.

చెల్లని 25వేలకుపైగా ఓట్లు

పట్టభద్రుల నియోజకవర్గంలో పట్టభద్రులు వేసిన ఓట్లలో సుమారు 25 వేలకుపైగా చెల్లకుండాపోయాయి. బ్యాలెట్ పేపర్‌పై అంకెలు వేయాల్సిందిపోయి, జై మల్లన్న, జై తీన్మార్, లవ్ యూ మల్లన్న, జై కాంగ్రెస్, జై కేసీఆర్, ఐ లవ్ యూ అంటూ రాసి ఓట్లు చెల్లకుండా చేశారు. కొన్ని బ్యాలెట్ పేపర్లపై లవ్ సింబల్స్ రాసినట్లు కౌంటింగ్ ఏజెంట్లు పేర్కొన్నారు. మరికొందరూ ఫోన్ పే నెంబర్లు రాసి డబ్బులు పంపించాలంటూ పేర్కొనడం గమనార్హం. పట్టభద్రులు ఇలా విచిత్ర ప్రవర్తనతో ఓట్లను చెల్లకుండా చేయడం పట్ల అధికారులు, అభ్యర్థులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పట్టభద్రుల అత్యాత్సాహం, విచిత్ర ప్రవర్తనతో ఓట్లను చెల్లకుండా చేయడం పట్ల తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

తప్పని ఎలిమినేషన్ రౌండ్

మొదటి ప్రాధాన్యత ఓట్లలో ఎవరికి 50 శాతం ఓట్లు రాకపోవడంతో ఎలిమినేషన్ రౌండ్ ప్రక్రియను గురువారం రాత్రి అధికారులు ప్రారంభించే అవకాశముంది. తక్కువ ఓట్లు వచ్చిన వారి రెండో ప్రాధాన్యత ఓట్లను లెక్కిస్తూ అవి ఎవరికీ వచ్చాయో ఆ అభ్యర్థికి ఆ ఓట్లను కలుపుతూ వీరిని తొలిగిస్తూ ఈ ప్రక్రియను పూర్తి చేస్తారు. ఈ ప్రక్రియ శుక్రవారం కూడా కొనసాగే అవకాశం కనిపిస్తుంది. ఏదేమైనా మూడు రౌండ్లలో వచ్చిన ఆధిక్యతను బట్టి కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకే విజయావకాశాలుండే అవకాశముందని భావిస్తున్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

మండల స్పెషల్ ఆఫీసర్ సంజీవరెడ్డి

నవతెలంగాణ-పర్వతగిరి

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని పర్వతగిరి మండల స్పెషల్ ఆఫీసర్ సంజీవరెడ్డి అన్నారు. పర్వతగిరి మండలంలో ప్రారంభించబడిన బడిబాట కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలల్లో నిర్వహించబడుతున్న పనులను పరిశీలించారు. అనంతరం పాఠశాలలకు పంపిణీ చేయబడుతున్న ఉచిత పాఠ్యపుస్తకాలను ఏకరూప దుస్తులను (యునిఫార్మ్)ను విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులతో కూడిన నాణ్యమైన విద్య ఉచితంగా అందించబడుతుందని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు. అనంతరం పర్వతగిరి మండల ఎంపీడీవో మాలోత్ శంకర్ మండల నోడల్ ఆఫీసర్ గాయపు లింగారెడ్డి మాట్లాడుతూ బడిబాట కార్యక్రమం ద్వారా పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలని ప్రధానో పాధ్యాయులకు సూచించారు. పాఠశాలలు ప్రారంభించే నాటికి పాఠ్యపుస్తకాలు, యునిఫార్మ్ అన్ని పాఠశాలల్లో అందుబాటులో ఉంటాయని నోడల్ ఆఫీసర్ లింగారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ పాక శ్రీనివాస్, ఐకెపి ఏ పి ఎం కష్ణమూర్తి, పర్వతగిరి, కొంకపాక కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు పాక రమేష్, భిక్షపతి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎమ్మార్సి, ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.

దమ్మన్నపేటలో : కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో



నాణ్యమైన విద్య లభిస్తుందని వైస్ ఎంపీపీ చొప్పరి సోమలక్ష్మీ అన్నారు. మండలంలోని దమ్మన్నపేట గ్రామపంచాయతీలో హెడ్మాస్టర్ అధ్యక్షతన బడిబాట కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైస్ ఎంపీపీ పాల్గొని మాట్లాడారు.విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలలో తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో హెడ్మాస్టర్ బి మహేష్‌నాయక్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ హైమ, సీఏ మండల పద్మ, టీచర్లు సత్యనారాయణరెడ్డి, కవిత, సరళ, సరస్వతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఐనవోలు : ఉడుతగూడెం పాఠశాలలో గ్రామ స్థాయిలో గ్రామ సంస్థల సమావేశం నిర్వహించి జయశంకర్ బడిబాట నమోదు డ్రైవ్‌పై చర్చించడానికి గ్రామ స్థాయిలో గ్రామ సంస్థల సమావేశం నిర్వహించారు. బడి ఈడు పిల్లలను పాఠశాలలో చేర్పించేందుకు ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు చుంచుకాల లింగారావు, అంగన్వాడి టీచర్ ప్రణీతరెడ్డి, తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పోలీసు అధికారులకు కొత్త చట్టాలపై అవగాహన అవసరం

సెంట్రల్ జోన్ డీసీపీ అబ్దుల్ బారీ

నవతెలంగాణ-వరంగల్

జులై 1 నుండి అమలు కానున్న నూతన చట్టాలపై ప్రతి ఒక్క పోలీసు అధికారి అవగాహన కలిగి ఉండాలని సెంట్రల్ జోన్ డీసీపీ అబ్దుల్ భారీ పోలీస్ అధికారులకు సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు సిబ్బందికి నూతన చట్టాలపై అవగాహన కల్పించడంలో భాగంగా విడతల వారిగా ఏర్పాటు చేసిన శిక్షణ తరగతుల్లో భాగంగా స్థానిక ములుగురోడ్‌లోని ఎల్‌బీ కళాశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన ఈ శిక్షణ తరగతులను సెంట్రల్ జోన్ డీసీపీ ముఖ్యం అతిథిగా హాజరై శిక్షణ తరగతులను గురువారం ప్రారంభించారు. అనంతరం డీసీపీ మాట్లాడుతూ జూలై ఒకటి నుంచి దేశవ్యాప్తంగా కొత్త చట్టాలను అమలు చేస్తూ భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, అందుకు అనుగుణంగా జూలై ఒకటి నుండి కొత్త చట్టాలను అనుసరిస్తూ ముందుకు సాగాల్సి ఉంటుందన్నారు. కొత్త చట్టాల గురించి ప్రతి ఒక్క అధికారి, సిబ్బందికి పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఇందులో భాగంగా జిల్లా పోలీసు లందరికీ విడతలవారీగా శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని, కొత్త చట్టాలైన భారతీయ న్యాయ సంహిత, భారతీయ



నాగరిక్ సురక్ష సంహిత, భార తీయ సాక్ష్యా అధినియం-2023 చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉన్నప్పుడే సమర్థవంతంగా విధులు నిర్వహించ గలమన్నారు. కొత్త చట్టాలపై అవగాహణ రావాలంటే నేర్చుకోవాలనే తపన మనలో ఉన్నప్పుడే సాధ్యమవుతుందని డీసీపీ తెలిపారు. కార్యక్రమంలో ఏసీపీలు నందిరామ్‌నాయక్, దేవేందర్‌రెడ్డి, ఇన్స్పెక్టర్లు గోపి, శివకుమార్, మల్లయ్య, సంజీవ్, సత్యనారాయణ రెడ్డి, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

తాటిచెట్లు నరికినవారిపై కేసు నమోదు చేయాలి

నవతెలంగాణ -నర్సంపేట

దుగ్గొండి మండలం పొనకల్ గ్రామంలో తాటిచెట్లు అక్రమంగా నరికిన వారిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని గౌడ జన హక్కుల పోరాట సమితి (మోకుదెబ్బ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం నర్సంపేట ఆబ్కారి సీఐ. నరేష్‌రెడ్డికి మోకుదెబ్బ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. అనంతరం రమేష్ గౌడ్ మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల కులాలలో గౌడ కులస్తుల వత్తి అత్యంత ప్రమాదకరమైనదన్నారు. గౌడ వత్తి దెబ్బతీసేలా తాటి, ఈత చెట్లను అభివద్ధి పేరుతో రోడ్డు వెడల్పు, చెరువు కట్టల మరమ్మత్తుతో విచ్చల విడిగా నరికి వేయడం సరైంది కాదన్నారు. దీనికి తోడు గ్రామీణ ప్రాంతంలో ఇష్టారాజ్యాంగ ప్రభుత్వం బెల్టు షాపులకు అనుమతులు ఇవ్వడం వల్ల గౌడ్ లకు కల్లు అమ్ముకునే పరిస్థితి లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. పాలకుల స్వార్థపూరిత ఆలోచన వల్ల కల్లుగీత పరిశ్రమ ఉనికి లేకుండా పోయిందని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలోనే పాలకులకు గౌడ కులస్తులు గుర్తుకు వచ్చి ఆ తర్వాత మరచిపోతున్నారన్నారని విమర్శించారు. తక్షణమే తాటిచెట్లు నరికిన



వారిపై చర్యలు తీసుకోవాలని, లేకపోతే గౌడ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని రమేష్‌గౌడ్ హెచ్చరించారు. కార్యక్రమంలో మద్దెల సాంబయ్య గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు జూలూరి హరిప్రసాద్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు కందుల శ్రీనివాస్ గౌడ్, సురేష్‌గౌడ్ పాల్గొన్నారు.



వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

జిల్లా వైద్యాధికారి వెంకటరమణ

నవతెలంగాణ-గీసుగొండ

వర్షాకాలంలో వచ్చే సీజన్ వ్యాధుల పట్ల వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి వెంకటరమణ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం అమలు అవుతున్న జాతీయ కార్యక్రమాలను ఆరోగ్య కేంద్రం డాక్టర్ అర్చనను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన అన్ని టార్గెట్లను పూర్తి చేయాలని వారికి ఆదేశాలు జారీ చేశారు. రాబోయే వర్షాకాలంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవ చేయాలని సిబ్బందికి వివరించారు. ఆరోగ్య కేంద్ర సిబ్బంది సమయపాలన పాటించాలని,లేనియెడల కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ సూపరిటెండెంట్ మధుసూదన్, ఆశ వర్కర్లు, ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.



ఇంకుడు గుంతలతో భూగర్భ జలాలు పెంపు

నవతెలంగాణ-పర్వతగిరి

ఇంకుడు గుంతల నిర్మాణం తో నీటి వదాను అరికట్టవచ్చని ఎంపీడీఓ శంకర్ తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పచ్చదనం పరిశుభ్రత వారోత్సవాలలో భాగంగా మండలంలోని నారాయణపురం గ్రామంలో గురువారం ఇంకుడు గుంతల ఇంటింటి సర్వే అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఇంటికి ఇంకుడు గుంత ఉండాలని లేనివారు దరఖాస్తు చేస్తే ప్రభుత్వం ప్రోత్సాహంగా రూ.6000 ఇంకుడు గుంత నిర్మాణానికి ఇస్తుందన్నారు. ఇంకుడు గుంతల నిర్మాణాలవల్ల నీటి వధాను అరికట్టి, భూగర్భ జల నీటిమట్టాలు పెంచవచ్చన్నారు. నీరు వధాగా వెళితే అపరిశుభ్ర పరిస్థితి ఏర్పడి ఈగలు, దోమలకు నిలయమై పలు రకాల వ్యాధుల బారిన పడి అనారోగ్యంతో ఆసుపత్రులకు వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడుతుందని తెలి పారు. కార్యక్రమంలో ఎంపీఓ శ్రీపాక శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని స్థానిక హైస్కూల్లో స్కూల్ లో గురువారం మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు 1030జతల ఏకరూప దుస్తుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సంజీవరెడ్డి, ఎంపీడీఓ శంకర్ నాయక్, ఎంపీఓ పాక శ్రీనివాసులు,మండల నోడల్ అధికారి గాయపు లింగారెడ్డి, ఏపీఎం తోటకూరి కష్ణమూర్తి, సీసీలు సుధాకర్, రమాదేవి, రవీందర్ రాజు, కాంతయ్య వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇండియా కూటమిదే నైతిక విజయం

నవతెలంగాణ-చెన్నారావుపేట

పార్లమెంటు ఎన్నికల్లో దేశంలో ఇండియా కూటమిదే నైతిక విజయమని నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రతిపక్ష పార్టీలపై బిజెపి కేంద్ర ప్రభుత్వం తీవ్రమైన నిర్బంధంతో ఇండియా కుటమికి మెజార్టీ రాలేదని ఆరోపించారు.

'కడియం'ను కలిసిన రెడ్డి సంఘం నాయకులు

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

హన్మకొండలోని ఎమ్మెల్యే కడియం శ్రీహరి నివాసంలో నూతనంగా ఎంపీగా భారీ మెజారిటీతో గెలిచిన కడియం కావ్య శుభాకాంక్షలు తెలిపి బోకే శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోపూ జయపాల్‌రెడ్డి, హనుమకొండ జిల్లా రెడ్డి సంఘ అధ్యక్షులు ఆర్జులా కిషన్‌రెడ్డి, మండల అధ్యక్షులు వీసం సురేందర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు టీఆర్‌కె రెడ్డి, పోలెపల్లి బుచ్చిరెడ్డి, మండల కార్యదర్శి వెల్గటి రాజిరెడ్డి, గంగుల రాజిరెడ్డి, మారపల్లి జయపాల్‌రెడ్డి, పింగిలి అశోక్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శ్రీహరిని కలిసిన వాల్మీక సంఘం నాయకులు

హనుమకొండలోని కనుకదుర్గ కాలనీలో నివాసం ఉండే స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని వాల్మీకి సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీహరిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వాల్మీకి కుల సంఘంపై ఎప్పటిలాగే ఆధార అభిమానులు ఉండాలని కడియం శ్రీహరిని కోరగా స్పందించిన కడియం తాను



ఎప్పుడు వాల్మీకి కులస్తులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా వాల్మీకి సంఘం అధ్యక్షుడు నిగ్గుల వెంకట ప్రసాద్, మడికొండ గ్రామ శాఖ అధ్యక్షుడు లింగమూర్తి, రిటైర్డ్ ప్రొఫెసర్ కష్ణమూర్తి, కాంగ్రెస్ నాయకుడు, కుర్ల రాజు, గ్రామ వాల్మీకి కుల సంఘం పెద్ద భోగి లింగయ్య, మండల రఘు, తదితరులు పాల్గొన్నారు.



ఈ నెల 10న ఉపాధి హామీ రాష్ట్ర సదస్సు

వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బిక్షపతి

నవతెలంగాణ-భీమదేవరపల్లి

ఉపాధి హామీ పథక పరిరక్షణ కోసం ఈ నెల 10న హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని మండల వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి ఆజ్మీరా బిక్షపతి పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని ముస్తఫాపూర్‌లో ఉపాధి హామీ కూలీలకు కరపత్రాలు అందజేశారు. ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే కూలీల ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందని హెచ్చరించారు. సదస్సుకు ఎక్కువ సంఖ్యలో కూలీలు తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు.



డీఎస్పీ రూపొందించిన చిహ్నాన్ని

రాష్ట్ర చిహ్నంగా రుపోందించాలి : డీఎస్పీ

నవతెలంగాణ-ఆత్మకూరు

ధర్మ సమాజ్ పార్టీ రూపొందించిన (రాజముద్రణ) చిహ్నాన్ని రాష్ట్ర చిహ్నంగా ప్రభుత్వం పరిగణించాలని డీఎస్పీ పార్టీ మండల అధ్యక్షులు మైదం రవి ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ జగన్మోహన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ప్రపంచంలో ప్రసిద్ధి గాంచిన ఉస్మానియా యూనివర్సిటీ, దాని నుంచి డాక్టరేట్ తీసుకున్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ చిత్రపటం ఉండటం, అణగారిన వర్గాల రాజ్యంకోసం, హక్కుల కోసం పోరాటం చేసిన సాయన్న, సర్దార్ సర్వాయ్ పాపన్న, సమ్మక్క-సారక్క చిత్రలను కూడా ఈ తెలంగాణ ప్రభుత్వ ప్రతిపాదిత చిత్రంలో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్ సలీం పాషా, తాజ్ , నేమత్, వజీర్, అఫ్రోజ్, కరీం పాల్గొన్నారు.



పత్తి పంటపై అవగాహన పెంచుకోవాలి

నవతెలంగాణ-ఎల్కతుర్తి

పత్తి పంటపై రైతులు అవగాహన పెంచుకోవాలని, పంటలో గులాబీ రంగు పురుగు నియంత్రణ కోసం లింగాకర్షణ బుట్టలు వాడాలని నవక్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ ప్రతినిధి వంగ రఘు అన్నారు. గురువారం ఎల్కతుర్తి మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో రైతులకు కార్గిల్ సంస్థ, సేఫర్డ్ సంస్థ సహకారంతో లింగాకర్షణ బుట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వంగ రఘు మాట్లాడుతూ పత్తి పండించే రైతులందరూ పురుగుల నియంత్రణపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. గులాబీ రంగు పురుగు ఎక్కువగా నష్టం చేస్తున్నదని, దీనివల్ల పత్తి దిగుబడి తగ్గడం, పత్తి నాణ్యత తగ్గడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. కార్యక్రమంలో కేశవపూర్ రైతు ఉత్పత్తిదారుల ప్రతినిధులు మౌనిక, రాజేందర్, లత తదితరులు పాల్గొన్నారు.



చంద్ర రాజేశ్వరరావు 118వ జయంతి

సీపీఐ కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

దున్నేవారికి భూమికి కావాలనిభూస్వామ్య దోపిడీ వ్యవస్థకుగా అంతరాలు లేని సమసమాజం కోసం ఉద్యమించిన గొప్ప నేత సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి చంద్ర రాజేశ్వరరావు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి అన్నారు. గురువారం హనుమకొండలోని బాలసముద్రం సీపీఐ జిల్లా కార్యాలయంలో రాజేశ్వర్‌రావు 118వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టు కార్యకర్తలు నాయకులు ముందుండి తమవంతు పాత్ర పోషించాలని చంద్ర రాజేశ్వరరావు కోరేవారని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, మునగాల బిక్షపతి, కర్రె లక్ష్మణ్, జక్కు రాజు గౌడ్, కామెర వెంకటరమణ, భాష బోయిన సంతోష్,.ఏశబోయిన శ్రీనివాస్, వేల్పుల సారంగపాణి తదితరులు పాల్గొన్నారు

వృథాగా పోతున్న మిషన్ భగీరథ నీరు

పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-దంతాలపల్లి

మండలంలోని బీరిశెట్టిగుడెం గ్రామంలో గత కొన్ని రోజుల నుంచి మిషన్ భగీరథ పైపు పగిలిపోయి నీరు కాలుషితం అవుతుంది. అధికారులు పైప్‌లైన్‌ను సరిచేసి ప్రజల రోగాల బారిన పడకుండా చూడాలని గ్రామవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నీటి ప్రవాహం ఆగిపోయిన తర్వాత పైపులోకి మురికినీరు వెళ్లి మరుసటి రోజు ఉదయం నీటి విడుదల కాగానే కొద్దిసేపటి వరకు మురికి నీరు వస్తున్నాయని దీనివల్ల డయేరియా వచ్చే అవకాశం ఉందని గ్రామస్తులు తెలిపారు. దీనిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మున్సిపల్ కార్మికులకు రెండు పూటల పని రద్దు చేయాలి

సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు టి ఉప్పలయ్య

నవతెలంగాణ-హన్మకొండ చౌరస్తా

ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల మున్సిపల్ కార్మికులకు రెండు పూటల పనిని రద్దు చేసి ఒకపూటనే 8గంటలు పని చేయించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు టి. ఉప్పలయ్య, బరుపట్ల మహేష్ డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు కార్మికులను రెండు పూటలా పని చేయించొద్దని, ఉదయం 5గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు మాత్రమే పని చేయించాలని మున్సిపల్ సీడీఎంఏ ఆఫీసు నుండి ఉత్తర్వులు అందినప్పటికీ, వరంగల్ మహానగరంలో మాత్రం ఒంటిగంట వరకు పని చేయిస్తున్నారని ఆరోపించారు. వరంగల్ మున్సిపల్ కార్మికులను ఎర్రటి ఎండల్లో పని చేయించడం సరైనది కాదని, వెంటనే రెండు పూటలా పని రద్దు చేసి, మరికొద్ది రోజులు, వర్షాలు వచ్చి వాతావరణం చల్లబడే వరకు ఒక్క పూట అది 12గంటల వరకే నిర్వహించాలని మున్సిపల్



వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) మున్సిపల్ అధికారులను డిమాండ్ చేస్తుంది. రెండు పూటలా పని ఆపకపోతే కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు.

ప్రభుత్వ పాఠశాలల్లోని పనులను త్వరగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నవతెలంగాణ-ఎల్కతుర్తి

ప్రభుత్వ పాఠశాలల్లో వివిధ వసతుల కల్పనకు అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో, మొదలైన పనులను పాఠశాలలు ప్రారంభానికి ముందే పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని పెంచికలపేట, జీల్గులలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో కొనసాగుతున్న పనులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన పనులను నాణ్యతగా ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాలల పునః ప్రారంభం సమీపిస్తున్న నేపథ్యంలో పాఠశాలల్లో చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. అందేలా మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అందించే ఏకరూప దుస్తులను తయారు చేస్తున్న ఎల్కతుర్తి మండల కేంద్రంలోని మహిళా స్వశక్తి కేంద్రాన్ని కలెక్టర్



సందర్శించారు. ఈ సందర్భంగా ఏకరూప దుస్తులను నిర్ణీత గడువులోగా అందించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి ఎం.పి.డి.వో విజయ్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

అధిక ధరలకు విక్రయిస్తున్న పూత మందుల స్వాధీనం

ఔషధ నియంత్రణ శాఖ అధికారుల తనిఖీ

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

దద్దుర్లు, దురద, కాలిన గాయాలు, ఇతర బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ల నివార ణకు ఉపయోగించే ముపిరోసిన్-2 పూతమందు (ఆయిం ట్మెంట్)లను అధిక ధరలకు విక్రయిస్తుండగా స్వాధీనం చేసుకున్నట్లు ఔషధ నియంత్రణ శాఖ హనుమకొండ ఇన్స్పెక్టర్ జన్ను కిరణ్ కుమార్ తెలిపారు. హనుమకొండలోని మానస మెడికల్ ఏజెన్సీలో జిల్లా ఔషధ నియంత్రణశాఖ సహాయ సంచాలకురాలు డాక్టర్ రాజ్యలక్ష్మి సమక్షంలో వరంగల్ డ్రగ్స్ ఇన్స్పెక్టర్ ఎం. అరవింద్ కుమార్ తో కలసి తనిఖీలు చేసినట్లు తెలిపారు. ఐదు గ్రాముల పూతమందు ట్యూబుపై రూ.130 ధర ముద్రించి అధిక ధరకు విక్రయి స్తున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. వాస్తవంగా ఒక గ్రామును రూ.20.29 ధర లెక్కన ఐదు గ్రాముల ట్యూబును 12శాతం వస్తు సేవల పన్నుతో కలిపి రూ.113.60కు విక్రయించాల్సి ఉండగా, రూ.16.40 ఎక్కువ కలిపి



విక్రయిస్తున్నారన్నారు. గరిష్ఠ ధర కంటే ఎక్కువకు విక్రయిస్తున్న రూ.3900 విలువైన 30 ట్యూబులను స్వాధీనం చేసుకున్నామని, వాటిని కోర్టులో స్వాధీనపర్చనున్నట్లు తెలిపారు. తయారి కంపె నీపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

నవతెలంగాణ-శాయంపేట

ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్య అందజేస్తున్నామని జెడ్పీఎస్ఎస్ బాలికల, బాలుర పాఠశాలల ప్రధానో పాధ్యాయులు శ్రీలత, వెంకటేశ్వరరావు అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారం ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాఠశాలలో కల్పిస్తున్న మౌలిక వసతులపై, విద్యార్థుల సాధించిన ర్యాంకులతో ముద్రించిన కరపత్రాలను పంచి పెడుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఫ్లెక్సీలతో బస్టాండ్ కూడలిలో ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫార్మ్, మధ్యాహ్నం భోజనం అందించడమే కాక, క్రీడలలో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఆరో తరగతి నుండి పదో తరగతి వరకు ఆంగ్ల మాధ్యమంలో విద్యను బోధిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాల చేసే ఆర్భాటాలకు మోసపోకుండా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో



చేర్పించాలని కోరారు. అంగన్వాడీ బడిబాట మూడేళ్ల నుంచి 5ఏళ్లలోపు పిల్లలను అంగన్వాడీ కేంద్రాలలో చేర్చాలని కోరుతూ అంగన్వాడీ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు శ్వేత, జ్యోత్స్న, కవిత, పుష్ప, రమ, ఆయాలు స్వరూప, సరోజన, తల్లులు, గర్భిణీలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు ఓటు వేసిన వారందరికీ ధన్యవాదాలు

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మారపల్లి సుధీర్ కుమార్

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీకి ఓటేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలని ఆ పార్టీ ఎంపీ అభ్యర్థి, హన్మకొండ జెడ్పీ చైర్మెన్ డాక్టర్ మారపల్లి సుధీర్‌కుమార్ అన్నారు. గురువారం బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ఓటమి గెలుపు అనేది సహజం అని, ప్రజల పక్షాన పోరాటం చేస్తామని అన్నారు. ప్రజల తీర్పును గౌరవిస్తామని, ప్రజల పట్ల నిబద్ధతతో ఉంటామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అమలు కానీ ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజల్ని మోసం చేస్తుందన్నారు. ఆగస్టు 15లోపు రెండు లక్షల రుణమాఫీని చేస్తామని చెప్పి రైతులను మోసం చేస్తూ, వారి ఓట్లను దండుకుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అనేక మోసపూరిత హామీలతో పాటు డబ్బులు పంచి ఎన్నికల్లో గెలిచిందన్నారు. ప్రజల తీర్పును శిరసా వహిస్తానని, రానున్న రోజుల్లో తిరిగి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందనే ధీమాను వ్యక్తం చేశారు. 64మంది ఎమ్మెల్యేలతో గద్దెనెక్కినటువంటి కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు ఎన్నికల్లో 8 సీట్లకే పరిమితమైందని ఆరు నెలల్లోనే ఇంత వ్యతిరేకత వచ్చిందని అన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి సొంత ఇలాకాలో, ముఖ్యమంత్రి ఇంతకుముందు ఎంపీగా గెలుపొందిన మల్కాజిగిరిలో సైతం బీజేపీ అభ్యర్థులు గెలిచారంటే సీఎం పాలన ఎలా ఉందో ప్రజలకు అర్థమైందన్నారు.6 గ్యారంటీలో 13అంశాల్లో ఐదు హామీలను నెరవేర్చకుండానే నెరవేర్చిందని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తూ ఇంకా ప్రజలను మభ్యపెడుతూ అభివృద్ధి ఆక్షేపణ లేకుండా చేస్తున్న ముఖ్యమంత్రికి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. బీజేపీ కూడా దేశవ్యాప్తంగా అనుకున్న స్థానాలు గెలవలేక పోయిందని, బిజెపిపై ప్రజలు వ్యతిరేకతతో ఉన్నారని,



అందుకే పార్లమెంట్ స్థానాలు భారీగా తగ్గాయని అన్నారు. ఎన్‌డీఏ కూటమిలోని పార్టీలతో జతకట్టి నరేంద్రమోడీ ప్రధానమంత్రిగా మరొకసారి కాబోతున్నారే తప్ప, 400 సీట్లు గెలుస్తామన్న బీజేపీ గతంలో గెలిచిన సీట్లు కూడా గెలవలేదని అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు జాతీయ పార్టీలను చూసి ఓటేసారని అన్నారు. అయినా కానీ వరంగల్ లోక్‌సభ స్థానంలో సుమారు రెండు లక్షల 30వేలు ఓట్లు బీఆర్ఎస్ పార్టీకి రావడానికి కృషి చేసిన కార్యకర్తలకు, నాయకులకు, ప్రజాప్రతినిధులకు, మాజీ ఎమ్మెల్యేలకు, మాజీ ఎమ్మెల్సీలకు ధన్యవాదాలు తెలిపారు. ఇకనైనా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధిపై దృష్టి పెట్టాలని, చిహ్నాల మార్పుల పైన, తెలంగాణ తల్లి విగ్రహం మార్పు పైన దృష్టి పెట్టకుండా ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ పులి రజనీకాంత్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉడతల సారంగపాణి, నార్లగిరి రమేష్, నయీముద్దీన్, చింతం యాదగిరి, సయ్యద్ మసూద్, బండి రజనీ కుమార్, జోరిక రమేష్ పోలపల్లి రామ్మూర్తి, చంద్రమోహన్, సల్వాజి రవీందర్‌రావు, రమేష్, కుసుమ లక్ష్మీనారాయణ, ఖలీల్ పాల్గొన్నారు.



ఎట్టకేలకు పైపులైన్ మరమ్మత్తు

నవతెలంగాణ కథనానికి స్పందన

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఉన్న మంచినీటి వాటర్ ట్యాంక్‌పై పైపులైన్‌ను గురువారం అధికారుల పర్యవేక్షణలో ఎట్టకేలకు మరమ్మతులు చేశారు. 'ఏడాదిగా లీకేజీ, మరమ్మతు చర్యలు శూన్యం, పట్టించుకోని అధికారులు, ట్యాంక్ నుంచి వృథాగా పోతున్న తాగునీరు' అనే కథనాన్ని 'నవతెలంగాణ' దినపత్రికలో ప్రచురితమైన విషయం విధితమే. ఈ కథనానికి స్పందించిన గ్రామ స్పెషల్ ఆఫీసర్, తసిల్దార్ సుభాషిని, ఆర్డబ్ల్యుఎస్ ఏఈ వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి మడి కొండ రత్నాకర్, మిషన్ భగీరథ కాంట్రాక్టర్‌తో కొత్త జీఐ పైపు తెప్పించి సిబ్బందితో బిగించారు. లీకేజీ అయిన పైపును డమ్మీ చేశారు. ఏడాదిగా లీకేజీ అయిన పైపు మరమ్మత్తు కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.



జర్నలిస్టు 'గోపగోని' జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

సీనియర్ జర్నలిస్ట్ 99 టీవీ ఛానల్ రిపోర్టర్ గోపగోని రమేష్ జన్మదిన వేడుకలు గురువారం గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జర్నలిస్టు యూనియన్, ప్రెస్‌క్లబ్ ప్రతినిధుల సమక్షంలో గోపగోని రమేష్ కేకు కట్ చేశారు. అనంతరం పలువురు జర్నలిస్టులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టిడబ్ల్యుజేఎఫ్ జిల్లా జనరల్ సెక్రెటరీ మండ రాజేష్ గౌడ్, ఈసీ మెంబర్ అంజి గౌడ్, సీనియర్ జర్నలిస్ట్ గూడెం శ్యామ్, సాల్మన్, భీమప్ప, వెంకటేష్ రాకేష్, ఓంకార్, మౌనిష్ గౌడ్, రఘు, అమర్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ ఘాతకాలకు...

-బలి పశువులు మూగజీవాలు...?

-వరస విద్యుత్ ప్రమాదాలతో ఆందోళనకుగు రైతులు

నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మండలంలోని విద్యుత్ ఘాతకానికి పశువులు బలైపోతున్న పరిస్థితి నెలకొంది. ప్రకతి ప్రళయానికి కొన్ని ప్రమాదాలు జరుగుతుండగా, అధికారుల నిర్లక్ష్యం తో విద్యుత్ ఘాతకానికి జంతువులు బలవుతున్న సందర్భాలు అనేకం ఉన్నాయి. మండలంలోని చాలా గ్రామాలలో ట్రాన్స్ఫార్మర్‌లు నేలపై ఉండటంతో మేత కోసం వెళ్లిన పశువులు దుర్మరణం చెందుతున్నాయి, వాటిని పెంచి పెద్ద చేసిన రైతులు మూగజీవాల మరణాలను చూసి చెల్లించి పోతున్నారు. ఇటీవల కాలంలో ఎడ్జెర్ల, గాలి వారిగూడెం, రూప్ సింగ్ తండా, తదితర గ్రామాలలో విద్యుత్ ప్రమాదాలకు గేదలు, ఆవులు, ఎద్దులు, లేగదూడలు మతి చెందుతున్నాయి, చేతికి వచ్చిన జంతువులు మరణాలను చూసి రైతులు తీవ్ర ఆందోళనకు అవుతున్నారు. అంతేగాక మతి చెందిన పశువులకు ప్రమాద బీమా సౌకర్యాలు లేకపోవడం దురదష్టకారం. విద్యుత్ రంగాన్ని మెరుగుపరచడానికి ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నప్పటికీ మండలంలోని మారుమూల ప్రాంతాలలో విద్యుత్తు స్తంభాలు ట్రాన్స్ఫార్మర్లు అస్తవ్యస్తంగా ఉన్నట్లు ఆయా గ్రామాల్లో రైతులు ఆరోపిస్తున్నారు. చెడిపాడు గాలివానలకు ట్రాన్స్ఫార్మర్లు నేలకూలి విద్యుత్ తీగలు నేలపై వాలుతున్న విద్యుత్ అధికారులు పరిరక్షణ లేక అనేక గ్రామాలలో కరెంటు స్తంభాలు విరిగిపోయి నేల పాలవుతున్న యాని రైతులు వాపోతున్నారు. గ్రామాలలో ఉన్న విద్యుత్ స్తంభాలను, ట్రాన్స్ఫార్మర్ వ్యవస్థను మెరుగుపరచాలని, ఈ ప్రాంత రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ఘనంగా ఆలేరు ఎమ్మెల్యే ఐలయ్య జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-లింగాలఘనపురం



జన హృదయనేత ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య జన్మదిన వేడుకలకు గురువారం లింగాలగణపురం మండల కాంటెస్ట్ జెడ్పీటీసీ, జనగామ జిల్లా కాంగ్రెస్ నాయకులు పోరెడ్డి మల్లారెడ్డి హాజరై శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగాలగణపురం మండలం కాంగ్రెస్ ఇంచార్జ్ బూడిద సదానందం గౌడ్, కుందారం ఎంపీటీసీ రజిత ఉపేందర్ గౌడ్, పోరెడ్డి సంగీత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కరాటే సమ్మర్ క్యాంపు ముగింపు వేడుకలు

నవతెలంగాణ-నర్మెట్ట



జనగామ జిల్లా డివైఎస్ఓ వారి ఆధ్వర్యంలో కరాటే సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుకలు నర్మెట్ట జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్ గురువారం జరిగాయి. ఈ వేడుకలకు కోయడ రవి మాస్టర్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ చోట ఖాన్ హాజరయ్యారు. సమ్మర్ క్యాంప్‌లో ఎర్రవెల్లి బాబు మాస్టర్ నర్మెట మండల్ ఇన్చార్జి పిల్లలకు కరాటే శిక్షణ ఇచ్చారు. శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మంతెన మణికుమార్, నెస్కో ఆర్గనైజర్ శ్రీకాంత్, అమ్మ ఫౌండేషన్ రమేష్, ఆనంద్, వై.రవి, సిహెచ్.సిద్దులు, వి.రమేష్, బి.నరేందర్, ఎం.రాజు తదితరులు పాల్గొన్నారు.



సమాజ చైతన్యానికి ప్రతీక ప్రభుత్వ విద్య

- ప్రధానోపాధ్యాయులు కళ్లెం వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-మహబూబాబాద్

సమాజ చైతన్యానికి ప్రతీకగా ప్రభుత్వ విద్యాసంస్థలు నిలుస్తున్నాయని ప్రధానోపాధ్యాయులు కళ్లెం వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని అమనగల్లు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాల ప్రభుత్వ ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, సత్య శంకర్ మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉచితంగా విద్యార్థులకు నోటు పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు, ఐదవ తరగతి నుంచి పదవ తరగతి వరకు ప్రీ మెట్రిక్స్ స్కాలర్షిప్స్, మధ్యాహ్న భోజనం, వారానికి మూడు రోజులు కోడిగుడ్లు, సహ పాఠ్య కార్యక్రమాలపై ప్రత్యేక శ్రద్ధలాంటి సౌకర్యాలు అందుతున్నాయని అన్నారు. అలాగే విద్యార్థులలో విద్య వైజ్ఞానిక ప్రదర్శనలు సమాజ చైతన్యానికి, నైతిక విలువల పెంపునకు పర్యావరణ పరిరక్షణకు సంస్కృతి, నాగరికతల పరిరక్షణ అలవాడేలా పెంపొందించేలా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విలేజ్ ఆర్గనైజేషన్ సభ్యులు, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు రజిత, మీనా, ఉపాధ్యాయులు దేశబోయిన వెంకన్న, ఎస్.కవిత, వి.శశిధర్, బలాస్టి రమేష్, భూక్య బాలాజీ, కారు పోతుల యుగంధర్, ఎండి ఉస్మాన్, ఎ. రామాచారి, ఎస్.హైమా, ఎస్కే. షమీం తదితరులు పాల్గొన్నారు.



బయ్యారం : జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని గురువారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రారంభించారు. ప్రభుత్వం కల్పించే సదుపాయాలు, నోట్ బుక్స్, స్కూల్ యూనిఫాం, మధ్యాహ్న భోజన వసతుల గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేసి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడానికి కృషి చేస్తామని ఉపాధ్యాయులు తెలిపారు.



తొర్రూరు : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచేందుకు బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం లక్ష్మీనారాయణ తెలిపారు. గురువారం డివిజన్ కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని ఆయా ప్రాంతాల్లో పర్యటించి విద్యార్థుల నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ ఈ నెల 19 వరకు బడిబాట కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. 6 నుంచి 14 ఏళ్లలోపు పిల్లలందరూ పాఠశాలల్లో చేరేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పి.వినోద్ రెడ్డి, ఎ.బ్రహ్మానందరెడ్డి, ఎండి మొమీన్ అలీ, సిహెచ్.స్వామి, పి.వెంకటేశ్వర్లు, టి.కుమారస్వామి, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



బడి ఈడు పిల్లలు బడిలో చేర్చాలి : డీఈవో రామారావు

తొర్రూర్ రూరల్ : బడిఈడున్న ప్రతి పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లోనే చేరాలని మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు అన్నారు. బడిబాట కార్యక్రమం ప్రారంభం సందర్భంగా తొర్రూరు మండలం అమ్మాపురం గ్రామంలో ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచార కార్యక్రమానికి డీఈవో రామారావు హాజరై మాట్లాడారు. ప్రైవేటు పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలల ముద్దు అనే నినాదంతో ప్రభుత్వ పాఠశాలలోనే అన్ని వసతులతో కూడిన నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని, గ్రామీణ ప్రాంత బడి ఈడు కలిగిన పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చేరి ఉన్నత చదువులు చదువుకోవాలని వారు తెలిపారు. మూడు సంవత్సరాల నిండిన పిల్లలు స్థానిక అంగన్వాడి కేంద్రాలలో పేర్లు నమోదు చేసుకోవాలని, ఆరు సంవత్సరాల నిండిన పిల్లలు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేరాలని వారు తెలిపారు. ప్రాథమిక విద్యా స్థాయిలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఏకైక డిజిటల్స్ స్థాయి తరగతులను నిర్వహిస్తున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మన అమ్మపురం పాఠశాల అని, గ్రామ ప్రజలంతా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రాము, గ్రామ స్పెషల్ ఆఫీసర్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుమ్మ వెంకటేశ్వర్లు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.మురళీకృష్ణ, ఉన్నత, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, వీరన్న, కే.నాగ మల్లయ్య, వెంకన్న, లక్ష్మణ్, అంగన్వాడీ టీచర్లు సరోజన, కవిత, పద్మావతి, అలివేలు విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఇనుగుర్తి : ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం స్థానిక జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బృందం మండల కేంద్రంలో 'బడిబాట' కార్యక్రమాన్ని గ్రామంలోని పలు వీధులలో నిర్వహించారు. ఎస్సీ కాలనీలోని 6వతరగతి నుండి పదవ తరగతిలలో చేరే విద్యార్థిని, విద్యార్థులను కలిసి, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను గురించి వివరించారు. తల్లిదండ్రులకు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివితే ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్స్, మధ్యాహ్నం భోజనం అవగాహన కల్పించారు. మొదటి రోజే దాదాపు పది మంది విద్యార్థులకు అడ్మిషన్ ఇవ్వడం జరిగిందని ప్రధానోపాధ్యాయురాలు జేరుబరాని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు కొమ్ము రాజేందర్, ఏ.యాకయ్య, సమ్మిరెడ్డి, ప్రవీణ్, కుమార్, బి.కిషన్, దేవేందర్, కే.యాకయ్య, శిరీష, నారాయణ, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ బడిలోనే నాణ్యమైన విద్య

- జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి నర్సింహారావు

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



ప్రభుత్వ బడిలోనే నాణ్యమైన విద్య అందుతుందని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వం బడిబాట కార్యక్రమాన్ని చేపట్టిందని, ఈ నెల 19 వరకు విద్యాశాఖ అధికారులు నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి నర్సింహరావు సూచించారు. గురువారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని మండలంలోని చాగల్లు గ్రామంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. 2024-25 విద్యా సంవత్సరంలో పాఠశాల వయస్సు పిల్లలను ప్రధానంగా, ప్రాథమిక పంచాయతీల ఆధారంగా గుర్తిస్తారని, ప్రభుత్వ విద్యలో నాణ్యత, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను తల్లిదండ్రులకు వివరిస్తూ, పిల్లలను తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా ఉపాధ్యాయులు చూడాలని అన్నారు. స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకుని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తామన్నారు. 7 నుంచి 10 వరకు ఇంటింటికీ ప్రచారం, 11న గ్రామసభ నిర్వహించి జయశంకర్ బడిబాటపై చర్చిస్తామని, 12న పాఠశాల పున:ప్రారంభంకు అన్ని పాఠశాలలను సుందరంగా తీర్చిదిద్దడం, విద్యార్థులకు పుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫాం అందజేత, 13న ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరాసీ, లెర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రాం, 14న సామూహిక అక్షరాస్యత కార్యక్రమం, 15న కేజీబీవీలో బాలికా విద్యపై కార్యక్రమం, 18న డిజిటల్ తరగతులపై అవగాహన కార్యక్రమం, 19న క్రీడోత్సవం వంటి పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేకాధికారి విజయ్ కుమార్, పంచాయితీ కార్యదర్శి అశ్విన్ కుమార్, ఉన్నత, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీఆర్పీ లవన్ కుమార్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షులు, సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్య... విద్యార్థులకు పునాది : ఎంపీడీవో రాములు

పాలకుర్తి : ప్రభుత్వ పాఠశాలల్లో విద్య విద్యార్థిని, విద్యార్థుల భవిష్యత్తుకు పునాది అని ఎంపీడీవో ఆవుల రాములు అన్నారు. గురువారం మండలంలోని విసునూరులో జరిగిన బడిబాట కార్యక్రమానికి విద్యాశాఖ నోడల్ అధికారి పోతుగంటి నరసయ్యతో కలిసి ఎంపీడీవో రాములు బడిబాట కార్యక్రమంలోపాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులచే విద్య బోధన ఉంటుందని, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వమే ఉచితంగా మధ్యాహ్న భోజనం, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌లు అందిస్తుందని తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అమ్మ ఆదర్శ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా నిలుస్తున్నాయని తెలిపారు. బడిబాట కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలకే విద్యార్థులను పంపించాలని సూచించారు. మండలంలోని పాలకుర్తి, బావిలాల, కురుమగూడెం కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలతోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు మాటూరి యాకయ్య, పాలకుర్తి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాయం శోభారాణి, కురుమ గూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరమల్ల బాబయ్య, విస్సురు ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెనుగొండ సోమన్న, ప్రభాస్ భారతీయుడు దొంతినేని వెంకటేశ్వరరావు, విస్నూరు అమ్మ ఆదర్శ ఉన్నత పాఠశాల చైర్మన్ బేజాడి సుమలత సంపత్‌లతో పాటు ఉపాధ్యాయులు ఓరుగంటి రమేష్, మాధురి, కవిత, హేమలత, ఉపేందర్, బలరాం నాయక్, రమేష్, క్రాంతి, చెన్నూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మరియ జత్యత, గ్రామస్తులు పాల్గొన్నారు.

లింగాలఘనపురం : ప్రభుత్వ పాఠశాలల్లో క్రమశిక్షణ, విలువలతో కూడిన నాణ్యమైన విద్య లభిస్తుందని ఎంపీడీవో జలేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రం, ప్రభుత్వ పాఠశాలలో బడిబాట కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు బడులు వద్దు ప్రభుత్వ బడులే ముద్దు అంటూ ప్రైవేటు బడుల మోజులో పడి ప్రభుత్వ బడులను నిర్లక్ష్యం చేస్తున్న ప్రజలకు ఒక అవగాహన కల్పించే అంశంపై చర్చ కొనసాగింది. గ్రామ ప్రజలు కూడా ఆలోచించాలి మన పిల్లలను మనబడిలోనే చదివించాలి, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే బోధనను అందించాలి, మన గ్రామంలో ప్రభుత్వ బడిని మనం కాపాడుకునే బాధ్యత మనపై ఉందని, గ్రామ పెద్దలు గ్రామంలో ఉన్న మేధావులు, గ్రామ యువకులు అందరూ దీనిపై ఆలోచించాలని వీలైతే గ్రామసభ ఏర్పాటు చేసుకుని ప్రైవేటు బడి బహిష్కరణ చేయడం చాలా మంచిది ఇలాగే మన ప్రభుత్వ బడిని పట్టించుకోకుండా కొన్ని సంవత్సరాలు ఉంటే ప్రభుత్వ బడులు మూత







బడి కార్పొరేట్ మయం అయిపోతుందని, అప్పుడు చదువు మామూలు ప్రజలకు అందుబాటులో లేకుండా పోతాయన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్, గ్రామ పంచాయితీ కార్యదర్శి, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : మండలంలోని ఆలింపురు గ్రామంలో బడిబాటను ప్రధానోపాధ్యాయులు యాదయ్యతో కలిసి ఎంపీటీసీ మహమ్మద్ మసూద్ గురువారం ప్రారంభించారు. బడిబాట ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలతో పాఠశాలలను బలోపేతం చేస్తు అన్ని వసతులు కల్పిస్తుందని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను అధిక సంఖ్యలో చేర్పించాలని ఎంపీటీసీ మహమ్మద్ మసూద్ అన్నారు. అనంతరం శ్రమదానం చేసి పాఠశాల ఆవరణంలోని పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కోటి, బాలకృష్ణ, రమణి, నరసమ్మ, మమత, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, అంగన్వాడి టీచర్లు వినోద, రమ, విజయ, వివో అధ్యక్షురాలు విజయలక్ష్మి ఫీల్డ్ అసిస్టెంట్ రాజేశ్వర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికీ...
ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

- వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

నవతెలంగాణ-జనగామ



అర్హులైన పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం వ్యవసాయ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వ్యాకాస జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టరేట్ ఏవో రవీందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం జనగామ జిల్లా అధ్యక్షులు గంగాపురం మహేందర్ అధ్యక్షత వహించగా జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ పాల్గొని మాట్లాడారు. అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, భూమిలేని పేదలకు సంవత్సరానికి రూ.12,000 చెల్లించాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుకూలంగా రోజువారి వేతనం కూలి పెంచాలని అన్నారు. వందరోజుల పని దినాలను 200 రోజులకు పెంచాలని, అలాగే పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని, పనిచేస్తున్న చోట ప్రమాదం జరిగితే ప్రమాద బీమా 5 లక్షలు ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే గతంలో లాగానే పే స్లిప్పులు ఇవ్వాలని, ఇల్లు కట్టుకోవడానికి కేంద్ర ప్రభుత్వం రూ. 10 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లాలోని ఆయా ప్రదేశాలలోగుడిసెలు వేసుకున్న ప్రతిచోట పేదలకు పట్టాలు ఇవ్వాలని వారన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లను పర్మినెంట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పొత్కనూరి ఉపేందర్, గోసంగి శంకరయ్య, సంఘం నాయకులు తాడెం రాములు, ఇంజ ఎల్లయ్య, అమరాజు, నరసింహులు, యాకన్న, కుమార్, రవి, రమేషు, ఉప్పలయ్య, నరసమ్మ, కలమ్మ, లచ్చమ్మ, సరస్వతి, ఎల్లయ్య, రాజమణి తదితరులు పాల్గొన్నారు.

2009 విద్యా హక్కు చట్టం ప్రకారం...
ఉచిత విద్య అందించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం

నవతెలంగాణ-జనగామ



2009 విద్య హక్కు చట్టం ప్రకారం ఎస్సీ ఎస్టీ, బిసి విద్యార్థులకు 25 శాతం ఉచితవిద్యను అందించాలని ఎస్ఎఫ్ఐ జిల్లాకార్యదర్శి ధర్మభిక్షం డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ధర్మభిక్షం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. ఫీజులు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలన్నారు. జిల్లాలో అనుమతులు లేకుండా కొన్ని ప్రైవేట్ పాఠశాలలు ముందస్తు అడ్మిషన్లు చేస్తూ రిజిస్ట్రేషన్ ఫీజులు సైతం భారీ మొత్తంలో వసూలు చేస్తున్నారన్నారు. అదేవిధంగా ఫీజులు ఇష్టారీతిన పెంచుతూ విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర జలగలా పిడుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంవత్సరం పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థుల దగ్గర నుండి స్టడీ సర్టిఫికెట్, టీసీ పేరుతో పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. విద్య హక్కు చట్టాన్ని అమలు చేయని పాఠశాలపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అనుమతులు లేకుండా పాఠశాలలను నడుపుతూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నప్పటికిని విద్యాధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రైవేట్ పాఠశాలలో ధన దాహానికి పేద మధ్య తరగతి విద్యార్థుల కుటుంబాలు నలిగిపోతున్నారని, అధికారులు నిర్లక్ష్యాన్ని వీడాలి అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల వర్గాల విద్యార్థులకు 25శాతం ఉచితంగా విద్యను అందించాలన్నారు. అలాగే పాఠశాలలో యూనిఫామ్, నోట్‌బుక్స్ అమ్మకాలను నిషేధించాలని కోరారు. గుర్తింపు లేని పాఠశాలలపై, అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలల యాజమాన్యాలపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు దాసగానీ సుమా, జిల్లా సహాయ కార్యదర్శి యకన్న రాథోడ్, నాయకులు సంజయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొత్త చట్టాలపై అవగాహన ఉండాలి

- వెస్ట్ జోన్ డీసీపీ సీతారామ్

నవతెలంగాణ-జనగామ





ప్రతీ పోలీసు నూతన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని వెస్ట్ జోన్ డీసీపీ సీతారాం అన్నారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు గురువారం పోలీస్ అధికారులు సిబ్బందికి నూతన చట్టాలపై అవగాహన కల్పించడంలో భాగంగా విడతల వారీగా ఏర్పాటు చేసిన శిక్షణ తరగతుల్లో భాగంగా స్థానిక యశ్వంతాపూర్‌లోని క్రీస్తు జ్యోతి కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ శిక్షణ తరగతులను వెస్ట్ జోన్ డీసీపీ ముఖ్యం అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ తరగతులకు జనగామ, స్టేషన్‌ఘనపూర్, వర్ధన్నపేట డివిజన్ల పోలీస్ అధికారులు, సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా డీసీపీ సీతారాం మాట్లాడుతూ జూలై 1 నుండి దేశవ్యాప్తంగా కొత్త చట్టాలను అమలు చేస్తూ భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, అందుకు అనుగుణంగా కొత్త చట్టాలను అనుసరిస్తూ ముందుకు సాగాల్సి ఉంటుందన్నారు. ఇందులో భాగంగా జిల్లా పోలీసులందరికీ విడతలవారీగా శిక్షణ తరగతులను నిర్వహించడం జరుగుతుందన్నారు. కొత్త చట్టాలైన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యా అధినియం-2023 చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉన్నప్పుడే సమర్థవంతంగా విధులు నిర్వహించగలమని, కొత్త చట్టాలపై అవగాహన రావాలంటే నేర్చుకోవాలనే తపన మనలో ఉన్నప్పుడే సాధ్యం అవుతుందని డీసీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ ఇన్స్పెక్టర్ రఘు, ఎస్సైలు సృజన్, శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది కె.అనిల్ కుమార్, బాబు పాల్గొన్నారు.

మోహన్‌ను పరామర్శించిన జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నేత నీలం మోహన్ స్వల్ప అస్వస్థతతో హైదరాబాద్ అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందగా గురువారం జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి పరామర్శించారు. వారితో పాటుగా కాంగ్రెస్ యూత్ రాష్ట్ర నేత కీసర దిలీప్ రెడ్డి, జనగామ డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాజి, మండల యూత్ అధ్యక్షుడు చిటకోడూర్ సంపత్, మైనారిటీ నేత అబ్బాస్ ఉన్నారు.



సింగారంలో 'బడిబాట'

నవతెలంగాణ-మహబూబాబాద్

ఎంపియుపిఎస్ సింగారం పాఠశాలలో గురువారం బడిబాట నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు, కొత్త లలిత, ప్రధానోపాధ్యాయులు డి. సుదర్ సింగ్, ఉపాధ్యాయులు యూటీఎఫ్ నాయకులు బి. హరి నాయక్, చంద్రమౌళి, శ్రీనివాసులు, విలేజ్ సెక్రటరీ వీరన్న, కమిటీ సభ్యులు, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి

- జిల్లా విద్యాశాఖాధికారి రామారావు

నవతెలంగాణ-పెద్దవంగర

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి బాధ్యతగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి రామారావు అన్నారు. గురువారం అవుతాపురం గ్రామంలో నిర్వహించిన 'బడిబాట' కార్యక్రమాన్ని డీఈవో ప్రారంభించారు. అనంతరం గ్రామంలో చేపట్టిన ర్యాలీ, మానవహారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచడం కోసం జూన్ 6 నుండి జూన్ 19 వరకు నిర్వహించే బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. నాణ్యమైన గుణాత్మకమైన విద్యను అందించడం కోసం ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు సమన్వయంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లల భవిష్యత్తుకు ఊతమిచ్చిన వారమవుతామన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచిత నాణ్యమైన విద్యతో పాటుగా, పాఠ్యపుస్తకాలు, రాత పుస్తకాలు, దుస్తులు, భోజనం వంటి అనేక సదుపాయాలను ప్రభుత్వమే కల్పిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి రాము, ఎంఎన్ఓ కళాధర్, ఏపీఎం రమణాచారి, పల్లె వైద్యాధికారి సబితారాణి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇంద్రసేనారెడ్డి, సీఆర్పీ వేముల సంతోష్, వీఓఏలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బెస్ట్ అవైలబుల్ ప్రవేశాల గడువు పెంచాలి

- ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు నరేష్

నవతెలంగాణ-పెద్దవంగర

బెస్ట్ అవైలబుల్ పాఠశాల గిరిజన విద్యార్థుల ప్రవేశాల గడువును పెంచాలని ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు కనుకుంట్ల నరేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. బెస్ట్ అవైలబుల్ పాఠశాలలో 2024-25 సంవత్సరానికి 3, 5, 8 తరగతుల్లో ప్రవేశానికి గిరిజన బాలబాలికల నుంచి దరఖాస్తులను జూన్ 6 సాయంత్రం 5 గంటల వరకు స్వీకరించారు. కానీ రెవెన్యూ అధికారులు ఎంపీ, ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ విధుల్లో ఉండడం వల్ల చాలా మంది విద్యార్థులు కులం, ఆదాయం ధృవీకరణ పత్రాలు అందక బెస్ట్ అవైలబుల్ ప్రవేశాలకు కోసం దరఖాస్తు చేసుకోలేదన్నారు. ప్రవేశాలకు గడువు పెంచి ప్రభుత్వం విద్యార్థులకు మరో అవకాశం కల్పించాలని కోరారు.

సంక్షేమ హాస్టల్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-మరిపెడ

బీసీ కళాశాల బాలుర వసతి గృహం మరిపెడలో ప్రవేశాల కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు బీసీ సంక్షేమ హాస్టల్ అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ మరిపెడ పట్టణంలో ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో చదువుతున్న ఇంటర్, డిగ్రీ, పీజీ, బి.ఎడ్, ఐటిఐ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. స్కాలర్షిప్‌కు అర్హులైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులకు ఆయా నిష్పత్తిలో సీట్ల కేటాయించబడును అడ్మిషన్ పొందిన విద్యార్థులకు ప్రభుత్వం సప్లై చేసే సన్నబియ్యంతో మెనూ ప్రకారం మంచి భోజన వసతులు కల్పించ బడుతున్నట్లు పేర్కొన్నారు. కావున అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలిని ప్రభుత్వ బీసీ కాలేజీ బాలుర వసతి గృహ సంక్షేమ అధికారిని కల్పన కోరారు. వివరాలకు ఫోన్:9948322446, 6305208131, 6281718795లను సంప్రదించాలని తెలిపారు.

నవతెలంగాణ

మహబూబాబాద్

శుక్రవారం | జూన్ 7, 2024 | www.navatelangana.com

నేటి నుంచి ప్రజా భవన్‌లో...

ప్రజావాణి పునర్‌ప్రారంభం

- ప్రజావాణి ఇంచార్జీ, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ.చిన్నారెడ్డి

నవతెలంగాణ-మహబూబాబాద్

హైదరాబాద్ ప్రజాభవన్‌లో ప్రజావాణిఅర్జీల స్వీకరణ కార్యక్రమం శుక్రవారం నుంచి పునఃప్రారంభంకానున్నట్లు ప్రజావాణి ఇంచార్జీ, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ.చిన్నారెడ్డి తెలిపారు. దేశ వ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్నందువల్ల ప్రజావాణి అర్జీల కార్యక్రమం తాత్కాలికంగా వాయిదా పడిందని చిన్నారెడ్డి పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల కోడ్ ముగిసిన నేపథ్యంలో ప్రజావాణి అర్జీల స్వీకరణ కార్యక్రమం మహాత్మా జ్యోతిబా ఫూలే ప్రజా భవన్‌లో ప్రతి వారం మంగళ, శుక్ర వారాల్లో కొనసాగుతుందని చిన్నారెడ్డి వివరించారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రజలు తమ సమస్యలను అర్జీల ద్వారా ప్రజావాణిలో అందజేయాలని కోరారు. ప్రజావాణి స్టేట్ నోడల్ ఆఫీసర్‌గా రాష్ట్ర మున్సిపల్ డైరెక్టర్ దివ్య వ్యవహరిస్తున్నారు.

వాహన విడిభాగాలు వేలం



నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉన్న గుర్తు తెలియని వాహనాలు, పోలీస్ వాహనాలకు చెందిన టైర్లు, బ్యాటరీలు, విడిసామాగ్రిని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, ఏఆర్ డిఎస్పీ శ్రీనివాస్, విజయ్ ప్రతాప్ ఆధ్వర్యంలో డిసిఆర్‌బి సీఐ సత్యనారాయణ, ఎస్‌బి ఇన్స్పెక్టర్ బాలాజీ వర ప్రసాద్, ఏవో సూపరింటెండెంట్ బి. సోములు నాయక్, ఆర్ఐ (ఎంటిఓ) సమక్షంలో గురువారం మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో వేలం పాట వేసినట్లు ఎస్పీ తెలిపారు. సుమారు 50 మంది పైగా ఆసక్తిగా వేలం పాటలో పాల్గొన్నారు. ఈ వేలం పాటలో మొత్తం స్క్రాప్ రూ.90,500లకు వేలం వేశారు. ఈ మొత్తం సొమ్మును జిల్లా ట్రెజరీలో డీడీ ద్వారా జమ చేసినట్లు ఎస్పీ తెలిపారు.



లీకేజీలపై స్పందించిన అధికారులు

- మరమ్మతులు చేపట్టాలని కార్యదర్శిలకు ఆదేశాలు
- 'నవతెలంగాణ' వార్తకు స్పందన

నవతెలంగాణ-మరిపెడ

మండలంలో పలు గ్రామపంచాయతీలలో లీకేజీలతో రోడ్లన్నీ బురద మయం అవుతున్న **'నవతెలంగాణ'** వార్త కథనంపై అధికారులు స్పందించారు. గురువారం మండలంలోని పంచాయతీ కార్యదర్శులకు ఎంపీఓ ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. ఈ మేరకు తాళ్లఊకల్, డిఎస్ఆర్ జిందాల్ తండా తదితర గ్రామాలలో గ్రామపంచాయతీ సిబ్బందితో పైపులైన్ లీకేజీలకు మరమ్మతులు చేపట్టారు. మిగతా గ్రామాలలో కూడా చేయాలని కార్యదర్శులను ఆయన ఆదేశించారు. దీనిపై నిర్లక్ష్యం చేసిన కార్యదర్శులపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అంతేగాక కాలువలను పూడిక తీసి, బురద రోడ్లపై మట్టి పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులకు స్పందించాలని ఆయన కోరారు. **'నవతెలంగాణ'**లో వచ్చిన వార్త కథనంపై గ్రామ పంచాయతీ పరిపాలన వ్యవస్థలో ఒక్కసారిగా కదలిక వచ్చింది. కాగా ప్రజా సమస్యలను వెలుగులో తెస్తూ పరిష్కారానికి కృషి చేస్తున్న 'నవ తెలంగాణ' పత్రికను పలువురు అభినందించారు.

'సిరి శ్రీనివాస్'కు గ్రీన్ ఛాంపియన్ అవార్డు



నవతెలంగాణ-పెద్దవంగర

మండల కేంద్రానికి చెందిన ఏదునూరి సిరి శ్రీనివాస్‌కు ప్రతిష్టాత్మకమైన తెలంగాణ గ్రీన్ ఛాంపియన్ అవార్డు లభించింది. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం హైదరాబాదులో నిర్వహించిన కార్యక్రమంలో పర్యావరణ అటవీ సైన్స్ అండ్ టెక్నాలజీ ముఖ్య కార్యదర్శి వాణి ప్రసాద్, రాష్ట్ర కాలుష్య నివారణ బోర్డు సభ్య కార్యదర్శి డాక్టర్ జ్యోతి బుద్ధ చేతుల మీదుగా తెలంగాణ గ్రీన్ ఛాంపియన్ అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చని పర్యావరణం కోసం, వ్యవసాయ సాగులో క్రిమిసంహారక మందుల నివారణకు తాను చేసిన కృషికి గాను రాష్ట్ర ప్రభుత్వం తనను గ్రీన్ ఛాంపియన్ అవార్డు తో సత్కరించిందని తెలిపారు. ఈ అవార్డును స్వీకరించడం పట్ల నా భాద్యత మరింతగా పెరిగిందన్నారు. రాబోయే రోజుల్లో ప్రజల్లో సామాజిక స్పృహ పెంపొందించేందుకు అనేక సేవా కార్యక్రమాలు చేపడతానని చెప్పారు.



పిడుగు పడి గడ్డివాము దగ్ధం

నవతెలంగాణ-మరిపెడ

మండలం వెంకంపాడు గ్రామంలో పిడుగు పడి గడ్డివాము దగ్ధమైంది. బుధవారం రాత్రి ఉరుములు మెరుపులతో కూడిన గాలివాన వచ్చింది. అదే సందర్భంగా పిడుగుపాటుకు వెంకంపాడు గ్రామానికి చెందిన బుర్ర రమేష్ రైతు గడ్డి వాముపై పడింది. నాలుగు ఎకరాల గడ్డివాము నిప్పుల మంటలతో రగిలిపోయి కాలి బూడిదైంది. ఒకపక్క వర్షం, మరోపక్క మెరుపులు ఉండటంతో ఎవరు బయటికి రాలేదు. దీంతో పశువుల కోసం నిలువ ఉంచుకున్న గడ్డి వాము మాడి మసైందని బాధిత రైతు రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలిసిన వెంటనే సంఘటన స్థలానికి గ్రామ మాజీ సర్పంచ్ వెళ్లి పరిశీలించారు. అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. కాగా ఈ రైతును ప్రభుత్వం ఆదుకోవాలని ఆ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తప్పెట్ల ఉప్పులమ్మ వెంకన్న ప్రభుత్వాన్ని కోరారు.

తల్లిని రక్షించండి...
దాతల సహకారం కోసం ఎదురుచూపు



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

జన్మనిచ్చిన తల్లి ఆరోగ్యం క్షీణించడంతో రక్షించుకోవడానికి ఆర్థిక స్తోమత లేని పిల్లలు దాతల సహకారం కోసం ఎదురుచూస్తున్నారు. తొర్రూర్ మండలం కంటాయపాలెం గ్రామానికి చెందిన బేడ బుడగ జంగాలకు చెందిన పస్తం ముత్యాలు భర్త ముత్తయ్య ఇతర ప్రాంతాల్లో సంచరిస్తూ జీవనోపాధి పొందేవారు. వీరికి ముగ్గురు కుమారులు రాజేష్, రమేష్, సాయి ఉన్నారు. వారి చిన్నతనంలోనే తండ్రి ముత్తయ్య హెచ్ఐవి వ్యాధితో మృతి చెందగా అప్పటినుండి తల్లి ముత్యాలు పోశన చూసుకుంటుంది. కాగా గత ఆరు నెలలుగా తల్లి ఆరోగ్యం క్షీణించంతో మంచం పట్టింది. తల్లికి వైద్య పరీక్షలు చేయించడానికి ఆర్థిక స్తోమత లేని కుమారులు తమ తల్లిని కాపాడాలంటూ గ్రామంలోని యువతను కోరగా వాట్సప్ ద్వారా వైరల్ అవుతుంది. ఇప్పటికైనా ప్రభుత్వం దాతలు సహకరించి తమకు ఆర్థికసాయం అందజేసి తల్లిని కాపాడాలని కుమారులు కోరుతున్నారు.ఫోన్‌పే,గూగుల్‌పేనెంబర్ 99499 49907 ద్వారా ఆర్థిక సహాయం అందించాలని బాధితులు కోరుతున్నారు.



మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నెల్లికుదురు

ఇటీవల బంజర గ్రామంలో దొనకొండ లింగయ్య మృతి చెందగా ఆ కుటుంబాన్ని పరామర్శించి 10,000 ఆర్థిక సహాయాన్ని అందించినట్లు ఆ గ్రామ మాజీ సర్పంచ్ నేలకుర్తి వెంకటరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన మృతి చెందడం ఎంతోబాధాకరమని, ఆయన మృతి గ్రామానికి తీరనిలోటని అన్నారు. ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు హుస్సేన్ నాయక్, మాజీ వార్డ్ మెంబర్ గుండెపాక నర్సయ్య, బండ్ల బూపాల్, గుగులోతు శ్రీను నాయక్, గొట్టే లింగయ్య, గొట్టే పుల్లయ్య, మాలోతు అచ్చమ్మ, షేక్ గోరీబి, బానోత్ ఈర్యా తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్ నమోదు

- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



నవతెలంగాణ-మహబూబాబాద్

నకిలీ విత్తనాలు అమ్మితే పిడి యాక్ట్ నమోదు చేస్తామని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ వ్యాపారులను హెచ్చరించారు. గురువారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, జిల్లా వ్యవసాయ అధికారి కె.అభిమన్యుతో కలిసి పట్టణంలోని విత్తన దుకాణం, కిసాన్ అగ్రిమాల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా విత్తన దుకాణంలో వున్న పత్తి, మిర్చి, వరి, మొక్కజొన్న విత్తనాల స్టాక్ వివరాలు స్వయంగా పరిశీలించారు. ధరల పట్టిక ఇన్వాయిస్, స్టాక్ రిజిస్టర్, రోజు వారీగా జరిగిన అమ్మకం, రైతుల వివరాలు, రైతు వారీగా అమ్మిన విత్తన రిజిస్టర్‌లను పరిశీలించారు. అనుమతిలేని విత్తనాలు, నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారిని ఆదేశించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అమ్మే విధంగా చూడాలని తెలిపారు. ప్రతిరోజు వచ్చిన సరుకు వివరాలు, రైతులకు అమ్మిన విత్తనాలవివరాలు, ముగింపు స్టాక్ -వివరాలు రికార్డులో వ్రాయాలని, లూజ్ విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్, కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో డివిజను, మండలాల వారీగా టాస్క్ ఫోర్స్ టీంలు (పోలీస్, రెవెన్యూ, వ్యవసాయశాఖ) అధికారులతో ఏర్పాటు చేశామని, ఈ టాస్క్ ఫోర్స్ టీంలు ప్రతి రోజు విత్తన దుకాణాలను తనిఖీ చేసి తగిన చర్యలు తీసుకొని ప్రతిరోజు రిపోర్ట్-సబ్మిట్ చేయాలని ఆదేశించారు. ఈ తనిఖీలో మండల వ్యవసాయ అధికారి తిరుపతి రెడ్డి, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

ఆరోగ్య సలహాలతో మాతృ మరణాల నివారణ

- సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్



నవతెలంగాణ-మహబూబాబాద్

వైద్యులు ఇచ్చే సలహాలు సూచనలు పాటించడం ద్వారా మహిళలు మాతృ మరణాలకు నివారించవచ్చని జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. గురువారం ఐడిఓసిలోని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయంలో డీఎంహెచ్‌వో డాక్టర్ కళావతి బాయి అధ్యక్షతన జిల్లాలో గత సంవత్సరం ఏప్రిల్ నుండి ఈ సంవత్సరం మార్చి వరకు జరిగిన 12 మాతృ మరణాలపైన జిల్లాలలోని మెడికల్ ఆఫీసర్‌లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ ప్రసూతి మరణం అనేది గర్భవతిగా ఉన్నప్పుడు లేదా గర్భం ముగిసిన 42 రోజుల లోపు తీవ్రతరం కాబడిన ఏదైనా కారణంతో మరణించిన మహిళ (లేదా బాలిక) మరణమును మాతృ మరణము అంటారని పేర్కొన్నారు. గర్భిణీ స్త్రీ ఇంటి వద్ద గాని, రెఫరల్ హెల్త్ ఫెసిలిటీ వద్ద లేదా ప్రసూతి కొరకు తీసుకొని వెలుతున్నప్పుడు మార్గమధ్యలో గాని సంభవించే ప్రతి ప్రసూతి మరణాన్ని 24 నుండి 48 గంటలలోపు తెలియజేయాలని, సమీక్షించబడాలని ఆయన తెలిపారు. డీఎంహెచ్‌వో డాక్టర్ కళావతి బాయి మాట్లాడుతూ ఒక గర్భిణీ తను గర్భం దరించిన వెంటనే కుటుంబ సభ్యులకు తెలియచేసి దగ్గరలోని ఆరోగ్య కార్యకర్త వద్ద నమోదు చేయుంచుకోని క్రమం తప్పకుండా డాక్టర్లతో పరీక్షించుకొని వారు చెప్పిన సూచనలు, సలహాలు పాటించడం వలన ప్రసూతి మరణాలను నివారించవచ్చని ఆమె పేర్కొన్నారు. జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ వెంకట్రాములు మాట్లాడుతూ గర్భం, ప్రసవ సమయంలో ప్రతి సంవత్సరం అర మిలియన్ మంది మహిళలు మరణిస్తున్నారని అంచనా వేయబడిందని, ప్రసవ సమయంలో జీవించి ఉన్న మరో 7 మిలియన్ల మంది మహిళలు తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాల ప్రకారం తెలుస్తుందని పేరుకొన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ డిఎంహెచ్‌ఓలు అంబరీష, డాక్టర్ మురళీధర్, ప్రోగ్రాం అధికారులు, డాక్టర్ బిందుశ్రీ, డాక్టర్ నాగేశ్వర్ రావు, డాక్టర్ సుధీర్ రెడ్డి, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ విద్య, గూడూర్ సివిల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వీరన్న, డిప్యూటీ మాస్ మీడియా ఆఫీసర్, ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్‌లు, మహేందర్ రెడ్డి, పురుషోత్తమ్, కేవి రాజు, గీత, ఇన్ చార్జ్ డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ, ఎన్‌హెచ్‌ఎం డిపిఓ రుక్మొద్దీన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఎంపీని కలిసిన విశ్రాంత ఉద్యోగులు

నవతెలంగాణ-తొర్రూరు

వరంగల్ పార్లమెంటుకు నూతనంగా ఎన్నికైన కడియం కావ్యను, ఎమ్మెల్యే కడియం శ్రీహరిని వారి నివాసంలో గురువారం తొర్రూరు విశ్రాంత ఉద్యోగుల సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువా కప్పి బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఇట్టేసోమారెడ్డి, కార్యదర్శి ఎండి యాకూబ్, కోశాధికారి చెన్నోజు విజయ్ కుమార్, అసోసియేట్ అధ్యక్షులు కోటయ్య ,జిల్లా కార్యదర్శి వంగపెల్లి రాజలింగం, వీరభద్రం, మాసిరెడ్డి సత్యారెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా భాద్యులు బాల్నే రామయ్య పాల్గొన్నారు.



కావ్యకు శుభాకాంక్షలు తెలిపిన కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-మరిపెడ

వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం నుండి విజయంసాధించిన ఎంపీ కడియం కావ్యకు క్లాస్-1 కాంట్రాక్టర్, మరిపెడ మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కొంపల్లి శ్రీనివాసరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. గురువారం హనుమకొండలోని కావ్య కార్యాలయంలో ఎంపీ కడియం కావ్య, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ నాయకులు ఎస్.కె అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ది డిపాజిట్ పథకం సద్వినియోగం చేసుకోండి : నోడల్ అధికారి రజిత

నవతెలంగాణ-గూడూరు

తెలంగాణ దశాబ్ద డిపాజిట్ పథకాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డిసిసిబి మోడల్ అధికారి రజిత అన్నారు. గురువారం మండల కేంద్రంలో డిసిసిబి బ్యాంక్‌లో దశాబ్ద డిపాజిట్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. సందర్భంగా రజిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అవతరించి దశబ్దకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్ రావు చేతుల మీదుగా నూతన డిపాజిట్ పథకం 'తెలంగాణ దశబ్ది డిపాజిట్ పథకం' ప్రవేశపెట్టారు. ఈ పథకంలో వినియోగదారులకు డిపాజిట్ పై వడ్డీ 8.10 శాతం చెల్లించడం జరుగుతుందని, సంవత్సరం కాల పరిమితి ఉంటుందని,ఈపథకం ద్వారా అన్ని కమర్షియల్ బ్యాంకులు చెల్లించే వడ్డీ కన్నా డిపాజిట్‌లపై అధిక వడ్డీ చెల్లిస్తామని పేర్కొన్నారు. పథకం సెప్టెంబర్ 1 వరకే ఉంటుందని, ఇదే వడ్డీ రేట్ పై చిన్న మొత్తలా పొదుపు కూడానెల నెల పొదుపు చేసుకోవచ్చునని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ చైతన్య, బ్యాంకు సిబ్బంది యాకుబ్ పాషా, లలిత, జీవన్, నగేష్ పాల్గొన్నారు.



పాఠశాలల అభివృద్ధి పనులు పూర్తి చేయాలి : ఎంపీడీవో వేణుమాధవ్



నవతెలంగాణ-పెద్దవంగర

ప్రభుత్వ పాఠశాలల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీవో వేణు మాధవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని కొరిపల్లి ప్రాథమికోన్నత పాఠశాల, శంకర్ తండా ప్రాథమిక పాఠశాలల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను అమ్మ ఆదర్శ పాఠశాలల ఏఈ అశోక్‌తో కలిసి సందర్శించారు. స్కూళ్లలో నీటి సరఫరా, విద్యుత్ పరికరాల ఏర్పాటు, మరుగుదొడ్ల మరమ్మతు, తాగునీటి సదుపాయం, పాఠశాలల ఆవరణలో మరమ్మతు తదితర పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అమ్మ ఆదర్శ పాఠశాల కింద ఆయా స్కూళ్లలో మరమ్మతు పనులు పక్కా ప్రణాళికతో పూర్తి చేయాలన్నారు.

ఉపాధి కూలీల సంఖ్య పెంచాలి...



ఉపాధి హామీ పథకంలో పని చేసే కూలీల సంఖ్య పెంచాలని ఎంపీడీవో వేణు మాధవ్ సూచించారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది సమన్వయంతో వెళ్తేనే ఫలితాలు బాగుంటాయన్నారు. నర్సరీల్లో పెరుగుతున్న మొక్కలకు నీరు పట్టి కాపాడాలన్నారు. ఎండలు తీవ్రంగా ఉన్నాయని కూలీలకు కనీస వసతులు కల్పించి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గరిష్ట స్థాయిలో కూలీలకు డబ్బులు చెల్లించేలా పని కల్పించాలన్నారు. త్వరలో నిర్వహించే హరిత హారం కార్యక్రమానికి సిద్ధం కావాలన్నారు. గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు.



ఉపాధి కూలీలకు పని దినాలు, కూలీ పెంచాలి

- మైదాన మండల కమిటీ కార్యదర్శి నాగేశ్వరరావు

నవతెలంగాణ-బయ్యారం

ప్రతి ఒక్క కుటుంబానికి ఉపాధి హామీ పథకంలో 200 రోజులు పని దినాలు కల్పించాలని, కూలి వేతనం రూ.600 చెల్లించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మైదాన మండల కమిటీ కార్యదర్శి మాదంశెట్టి నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 10న మండల కేంద్రంలో జరిగే నిరసన కార్యక్రమం జయప్రదం చేయాలని కోరుతూ గురువారం మండలంలోని గొల్లగూడెం, నర్సాతండా గ్రామాల పరిధిలో ఉన్న ఉపాధి కూలీల పని ప్రదేశం వద్ద కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో ఉన్నతమైన లక్ష్యంతో దేశవ్యాప్తంగా తీసుకువచ్చిన ఉపాధి హామీ పథకాన్ని, కేంద్ర ప్రభుత్వం నిధులు తగ్గిస్తూ, ఈ పథకానికి తూట్లు పొడుస్తుందని అన్నారు. దీని వల్ల పని దినాల తగ్గింపు కానీ, పూర్తిగా రద్దు చేయడం జరుగుతుందని, పని చేసినా డబ్బులు చెల్లింపులు ఉండదని వారు విమర్శించారు. పని ప్రదేశం వద్ద సరైన సౌకర్యాలు, వసతులు కల్పించడం లేదని ఆయన తెలిపారు. పనిచేసే వారికి పారలు, గడ్డపారలు అందించకుండా నిర్లక్ష్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేసే చర్యలను ప్రతి ఒక్కరు ఖండించాలని, ఈ చర్యలకు వ్యతిరేకంగా ప్రజలందరూ పోరాటం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతుకూలీ సంఘం మండల నాయకులు గుండెబోయిన లింగముల్లు, హన్మ, శేషు, పిడిఎస్యు నాయకులు నేతకాని రాకేష్ పాల్గొన్నారు.



సీఎంను కలిసిన బలరాం నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలుపొందిన బలరాం నాయక్ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. గురువారం బలరాం నాయక్ తన పుట్టినరోజు సందర్భంగా తాను గెలిచిన సందర్భంగా సీఎంను కలిసి ఆశీర్వాదం పొందారు. దశాబ్దకాలం తర్వాత మానుకోటలో కాంగ్రెస్‌కు పూర్వ వైభవం సాధించిన మాజీ మంత్రి బలరాం నాయక్‌ను సీఎం అభినందించారు. సీఎంను కలిసిన వారిలో సీఎం ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, మంత్రి సీతక్క, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, డాక్టర్ భూక్యా మురళి నాయక్, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకటరావు, డిసిసి అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చంద్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి గోపాల్ రెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు బలరాం నాయక్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.



మాజీ కేంద్రమంత్రి బలరాం నాయక్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-నెల్లికుదురు

మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏదేళ్ల యాదవరెడ్డి, మాజీ జెడ్పిటిసి హెచ్. వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ తెలిపారు. మండల కేంద్రంలో ఆ పార్టీ మండలాధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఎంపీ బలరాం నాయక్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కేకులు కట్ చేసి మిఠాయిలు పంచుకొని సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బలరాం నాయక్ గతంలో ఎంపీగా గెలిచి కేంద్ర మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టారని, నేడు తిరిగి ఎంపీగా గెలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర కన్వీనర్ పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరికుంట్ల మౌనేందర్, గ్రామ అధ్యక్షులు రత్నపురం యాకయ్య, మండల నాయకులు నరేష్, గంజి గోవర్ధన్, ఎండి మౌలానా, సతీష్, మల్లేష్, వరిపెల్లి ఉప్పలయ్య, జిలకర యాలాద్రి, యాకూబ్, డాక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్కే అజ్గర్ అలీ, సట్ల యాకయ్య, మాజీ ఉపసర్పంచ్ ప్రవీణ్, గుండ్లపెల్లి యాకయ్య, తోట యాకయ్య, బొల్లు లింగమూర్తి, మంగీలాల్, బిచ్చ నాయక్, సోమయ్య, భూతరాజు, శ్రీను, బల్లేపల్లి సతీష్, నల్లమాస శ్రీనివాస్,లక్కీ హెచ్ మల్లేష్, గుగులోతు నరేష్ తదితరులు పాల్గొన్నారు.



ఇనుగుర్తి : ఇనుగుర్తి గ్రామ పార్టీ అధ్యక్షుడు గంజి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీ బలరాం నాయక్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండలాధ్యక్షుడు కొరెల్లి సతీష్ పాల్గొన్నారు. మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గంజి రాజేందర్ రెడ్డి, కురెల్లి సతీష్ కేక్‌ను కట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బలరాం నాయక్ విజయానికి తోడ్పడిన కార్యకర్తలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపాధ్యక్షుడు దేవులపల్లి వెంకన్న, జిల్లా నాయకులు చిన్నాల కట్టయ్య, గుజనూరి బాబురావు, కొట్టం మహేందర్, మహిళా అధ్యక్షురాలు ఒర్రె కవిత, పరుపాటి రాములు, ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు నాగెల్లి సుధీర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మహంకాళి సలీం, చేట్టబోయినయాకన్నా, అజయ్, చరణ్, చందర్, ఖలీల్, యాకన్న మండల, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



గార్ల : మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుగులోత్ శ్రీను ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా జెడ్పిటిసి జాటోత్ ఝాన్సీ లక్ష్మి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ధనియకుల రామారావు కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. బలరాం నాయక్ ఆయురారోగ్యలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుగులోతు వ్యశా, పి.కళ్యాణ్, వి.శేఖర్, జి.ఉష, ప్రవీణ్, వీరేశం, బావ్ సింగ్, నవీన్ యాదవ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో...

మానుకోట ఎంపి పోరిక బలరాం నాయక్ జన్మదిన వేడుకలను స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ శ్రేణులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు గుండా వెంకటరెడ్డి, టి.కృష్ణగౌడ్, బి.హతిరాం, కె.రామకృష్ణ, కె.కుమార్, పృధ్వి నాయక్, వెంకటేశ్వర్లు, నరసింహారావు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ గుడిలో 100 కొబ్బరికాయలు...



మహబూబాబాద్ : మహబూబాబాద్ పార్లమెంటు, సభ్యులు పొరిక బలరామ్ నాయక్ అత్యధిక మెజార్టీతో సందర్భంగా, పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్థానిక ముత్యాలమ్మ గుడి వద్ద వంద కొబ్బరి కాయలు కొట్టి మొక్కు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. టీపీసీసీ ఓబీసీ స్టేట్ జాయింట్ కోఆర్డినేటర్ పింద్రాల రాందాసు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘణపురపు అంజయ్య, నాయకులు అరెంద్ర వెంకటేశ్వర్లు, జులకంటి సీతారాం రెడ్డి, సిరిపురం వీరన్న, చెన్నూరు విజయలక్ష్మి వంశీ, రియాజ్ అన్సారీ, తోట వెంకన్న చిరంజీవి బండారు, పద్మం ప్రవీణ్, సిద్ధు, రమేష్, అరుణ్ పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యులపై దాడులను అరికట్టాలి

- ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా చైర్మన్ చాగర్తి లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-గణపురం

గ్రామీణ ప్రాంత పేదలకు నిరంతరం సేవలందిస్తున్న ఆర్ఎంపీ, పీఎంపీ గ్రామీణ వైద్యులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా చైర్మెన్ చాగర్తి లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. గురువారం గణపురం మండల కేంద్రంలో ఆర్ఎంపీల సంఘం మండల అధ్యక్షుడు నడిగొట్టి రాములు అధ్యక్షతన మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... ఆర్ఎంపీ, పీఎంపీ వ్యవస్థ ఇప్పుడు పుట్టలేదని ఈ విషయాన్ని ఐఎంఏ, ఎన్ఎంసీ వైద్యులు తెలుసుకోవాలన్నారు. ఆర్ఎంపీ, పీఎంపీలను దెబ్బ తీసేందుకు ఐఎంఏ. ఎన్ఎంసీ వైద్యులు ఏకమై దాడులు చేస్తున్నారన్నారు. తమపై దాడులు చేస్తున్న డాక్టర్ల తల్లి దండ్రులు కూడా ఆర్ఎంపీ పీఎంపి డాక్టర్ల తో వైద్య సేవలు చేసుకున్న వారే అన్నారు. చిన్న పల్లెటూరులో గ్రామస్తులకు అందుబాటులో ఉండి వైద్య సేవలు చేస్తున్నామని దీంతో తమ కుటుంబాలను పోషించుకుంటున్నామన్నారు. దాడులు నిలిపివేసి తాము వైద్య సేవలు చేసుకునేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు విద్యాసాగర్, కూతురు రమణ, దౌడు రమేష్, ధనంజయ అజ్మత్, తదితరులు పాల్గొన్నారు.



నేడు జిల్లాలో భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి పర్యటన

నవతెలంగాణ-భూపాలపల్లి/మహాదేవపూర్



నేడు శుక్రవారం జిల్లాలో రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పర్యటించనున్నారు. ఉదయం 11:40 గంటలకు బేగంపేట విమానాశ్రయం నుండి బయలుదేరి హెలికాప్టర్‌లో 12:30 గంటలకు పెద్దపల్లి జిల్లాలోని సుందిళ్ల బ్యారేజ్‌కు చేరుకుని, సుందిళ్ళ బ్యారేజి పరిశీలన చేస్తారు. అనంతరం సుందిళ్ళ నుండి 1 గంటకు బయలుదేరి 01:15కి జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అన్నారం బ్యారేజ్‌కు చేరుకుంటారు. 01:15 నుండి 01:45 వరకు అన్నారం బ్యారేజ్‌ని పరిశీలిస్తారు. అనంతరం 01:45కి అన్నారం బ్యారేజి నుండి బయలుదేరి 2 గంటలకు మేడిగడ్డకు చేరుకుని భోజనం చేస్తారు. అనం తరం 3 గంటల నుండి 4 గంటల వరకు మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్‌లో జరుగుతున్న మరమ్మత్తు పనులను పరిశీలిస్తారు. సాయంత్రం 4 గంటలకు హైదరాబాదుకు బయలుదేరి వెళ్తారు. ఇదే రోజు న్యాయ విచారణ కమిషన్ చైర్మన్ జస్టిస్ సీపీ ఘోష్ సుందిళ్ళ అన్నారానికి రానున్నారు.

అంబేద్కర్ నేషనల్ అవార్డుకు ఎంపిక



నవతెలంగాణ-గణపురం

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డుకు ఎలక్ట్రిసిటీ ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ స్టేట్ జెన్కో యూనియన్ వైస్ ప్రెసిడెంట్ చిలువేరు మల్లయ్య ఎంపికయ్యారు. 2024కు గాను సెలక్షన్ కమిటీ నేషనల్ చైర్మన్ బీఎస్‌పి జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకష్ణ ఈ అవార్డు ఆహ్వాన పత్రాన్ని హైదరాబాద్‌లోని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయంలో అందించనున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సాహిత్యాన్ని ముందుకు తీసుకపోవడం కోసం బహుజన సాహితి అకాడమీ వారు ఏటా ప్రజా ఉద్యమకారులు, సంఘ సేవకులు, రచయితలు, కవులు, స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. టీఎస్ జన్కోలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న చిలువేరు మల్లయ్యను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు వారు తెలిపారు.

అత్యాధునిక టెక్నాలజీ పట్ల అవగాహన



నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూర్, గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న ఏఎన్ఎంలు. ఆశాలకు గురువారం నూతనంగా వచ్చిన 108 నియానటల్ అంబులెన్స్ గురించి 108 జిల్లా మేనేజర్ మెరుగు నరేష్. అవగాహన కల్పించారు. 108 నియానటల్ అంబులెన్స్ లో అప్పుడే పుట్టిన పిల్లల నుండి మూడు సంవత్సరాల పిల్లల వరకు అంబులెన్స్‌లో ఉన్న అత్యాధునిక టెక్నాలజీ పరికరాలను ఏ విధంగా ఉపయోగించుకోవాలో అవగాహన కల్పించారు. 108 సర్వీస్, 102 సర్వీస్ ఎఫ్‌హెచ్ఎస్(పార్థీవదేహం) వాహనం సర్వీస్‌ను ఉపయోగించుకోవాలో వివరించారు. ఈ ఎండాకాలంలో ఎండ దెబ్బ తగలకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ సుజాత, పైలట్ రియాజ్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

నూతన భవన నిర్మాణం చేపట్టాలి

తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం

నవతెలంగాణ-మహాదేవపూర్



నూతన భవనం నిర్మాణం చేపట్టాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ డిమాండ్ చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాలలు ప్రోగ్రాంలో భాగంగా జిల్లాలో మరమ్మత్తులు చేస్తున్న నేపథ్యంలో గురువారం మహాదేవపూర్ మండలంలోని భీరా సాగర్ ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించి మాట్లాడారు. 20ఏండ్ల కిందట నిర్మించిన ప్రాథమిక పాఠశాల నేడు శిథిలావస్థకు చేరుకుందని అన్నారు. ఇలాంటి స్కూల్ బిల్డింగ్‌లను కూల్చివేసి కొత్త నిర్మాణాలు చేపట్టాల్సి ఉందన్నారు. కానీ, వాటికే మరమ్మత్తులు చేయడం ద్వారా ఉపయోగం లేదని అన్నారు. నాడు నాసిరకంగా నిర్మించడంతో స్లాపు పెచ్చులూడి వర్షం నీరు లోపలికి వస్తుందని అన్నారు. మరమ్మత్తుల పనులు మొదలుపెట్టకముందే సంబంధిత అధికారులు సందర్శించి పరిశీలించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు మేకల రాజు మరియు సంఘం నాయకులు గుంటి లక్ష్మణ్ మహేష్ గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్ అందజేత

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని బొమ్మాపూర్ గ్రామానికి చెందిన మాడక చిన్నబాపుకు రూ.55,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్‌ను గురువారం బొమ్మాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు ఒడేటి లచ్చిరెడ్డి, బొమ్మాపూర్ గ్రామ అధ్యక్షుడు చీర్ల చంద్రశేఖర్, సీనియర్ నాయకులు పుప్పిరెడ్డి వెంకట్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, శివరావు నారాయణ, శ్రేణిగారం రాజిరెడ్డి, మాడక మల్లారెడ్డి, సింగిరెడ్డి రమేష్‌రెడ్డి, బొక్కల రాజిరెడ్డి, బొక్కల ప్రతాప్‌రెడ్డి, మాడక తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామగ్రామాన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట

బడి-ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని



నవతెలంగాణ - ములుగు

బడి-ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలనీ జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణి ని తెలిపారు.గురువారం బండారుపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలల యందు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని పాఠశాలలు ఉదయం ఏడు నుంచి 11 గంటల వరకు బడిబాట కార్యక్రమం నిర్వహించాలని, విద్యార్థుల నమోదును పెంచడానికి కషి చేయాలని, పాఠశాల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేస్తున్న పనులను క్షేత్రస్థాయికి తీసుకెళ్లి విద్యార్థుల నమోదు పెంచాలని కోరారు. సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు రాజు, సాంబయ్య ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి, ఏఏపీసీ వీఓ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



వాజేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో..

నవతెలంగాణ-వాజేడు

ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమాన్ని వాజేడు మండల విద్యాశాఖ అధికారి తేజావత్ వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లోని అన్ని పాఠశాలలలో బడిబాట కార్యక్రమం నిర్వహించాలని, విద్యార్థుల నమోదు పెంచడానికి కృషి చేయాలని అన్నారు. ప్రధానోపాధ్యాయులు ఆనందరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి



నవతెలంగాణ-చిట్యాల

బడి ఈడు పిల్లలను గుర్తించి ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించాలని ఎంఈఓ కోడెపాక రఘుపతి అన్నారు. గురువారం మండలం కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో బడిబాట కార్యక్రమం సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. బడి ఈడు పిల్లలను, డ్రాప్ అవుట్ పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించాలని ఎంఈఓ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు అంగన్‌వాడీ, మహిళా సమాఖ్య సంఘాలు, యువజన సంఘాలను భాగస్వామ్యం చేసి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బైరం కల్పన ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్ రఘుపతి, ఎస్సీ హాస్టల్ వార్డెన్ నేపాలి వేణు సింగ్, మహిళా సమైఖ్య వీవోలు చందర్, అంగన్వాడీ టీచర్ భాగ్యలక్ష్మి, పిఎస్ హెడ్మాస్టర్ తిరుపతిరెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బరిగలపల్లి ఎంపీపీఎస్‌లో..



నవతెలంగాణ - ములుగు

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు గురువారం బరిగలపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బడిబాట ప్రతిజ్ఞ, బడిబాట ర్యాలీని ఏఏపీసీ(అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ) చైర్‌పర్సన్ కయిత పద్మ కుమారస్వామి ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయులు కొత్తపల్లి పోషన్న పాల్గొని బడిబాట కార్యక్రమాల పై వివరించారు. అనంతరం అందరిచే బడిబాట ప్రతిజ్ఞ చేయించి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల వికాసానికి అవసరమైన ఆటలు, పాటలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలకు సంబంధిన్చిన సహపాఠ్య అంశాలు నేర్పిస్తారని అన్నారు. అంగన్వాడీ టీచర్ ప్రమీల, శిరీష, శివాజీ యూత్ అధ్యక్షులు డాంగి సురెందర్, సాయి కుమార్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బడిబాట కార్యక్రమం

నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవపూర్ మండల కేంద్రంలో గురువారం బడి బాట కార్యక్రమం ప్రారంభమైంది. బాలికల పాఠశాల ఉపాధ్యాయులు మడక మధు సతీష్ పాల్గొని విద్యార్థులను బడిలో చేరాలని, పాఠశాలకు రానివారికి కౌన్సిలింగ్ ఇచ్చి తల్లిదండ్రుల ద్వారా పాఠశాలలో చేరాలని కోరారు

బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

ఎంఈఓ గొంది దివాకర్



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో బడి ఈడు పిల్లలను గుర్తించి బడిలో చేర్పించాలని ఎంఈఓ గొంది దివాకర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కే రఘురాం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ దివాకర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు గ్రామస్తులు స్వయం సహాయక సంఘాల సభ్యుల భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చేరిన విద్యార్థులకు ప్రభుత్వం రెండు జతల యూనిఫార్మ్ మధ్యాహ్న భోజనం, రాగిజావ డిజిటల్ క్లాస్ రూమ్ బోధన ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు తదితరవి అందించడం జరుగుతుందన్నారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమై బడిబాట కార్యక్రమంపై దిశా నిర్దేశం చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఎస్‌హెచ్‌జి సభ్యులు పాఠశాల విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో చదివించాలి

ప్రధానోపాధ్యాయుడు దూలం కుమారస్వామిగౌడ్



నవతెలంగాణ-గణపురం

బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దూలం కుమారస్వామిగౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ విద్యాసంవత్సరంలో గ్రామంలోని బడి ఈడు పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశం పొంది భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలన్నారు. ప్రభుత్వం 'మన ఊరు-మనబడి' కార్యక్రమం కింద పాఠశాలల్లో సకల సౌకర్యాలు కల్పించిందన్నారు. సీఎం బ్రేక్ ఫాస్ట్ రాగిజావ, మధ్యాహ్న భోజన పథకం, వారానికి మూడు గుడ్లు, పాఠ్యపుస్తకాలు, రెండు జతల యూనిఫాంలు, తదితర సౌకర్యాలు కల్పించినట్టు చెప్పారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులతోపాటు ఉపాధ్యాయులు కందుకూరి నరసింహమూర్తి, రాచకొండ భాస్కర్, దాసరి చంద్రమౌళి, మడిపోజు శ్రీదేవి, పరికి కోమల, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మెన్ దూడపాక రజిత, విద్యార్థులు పాల్గొన్నారు.

మొట్లపల్లిలో బడిబాట...



నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలంలోని మొట్లపల్లి గ్రామ జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు కుమారస్వామి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు గురువారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వం అందిస్తున్న విద్య గురించి వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో 100శాతం ఉత్తీర్ణతతో పాటు వివిధ కాంపిటీటివ్ పరీక్షలలో విజయాలు సాధిస్తున్నారని ఎన్‌సిసి లోను ఆటలలోను రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ చాటుతున్నారని తెలిపారు. తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ చిలుకూరి కరణ, ఉపాధ్యాయులు నరసింహ స్వామి, సంపత్‌కుమార్, వీరయ్య, ఉమారాణి రవీందర్, శ్రీధర్, స్వామి, మధుసూదన్,రాజయ్య,రవి ప్రసాద్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేందర్, సదానందం, మహేష్, నాగేందర్, పద్మ, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే గుణాత్మక విద్య

ప్రధానోపాధ్యాయులు సతీష్ రెడ్డి



నవతెలంగాణ-రేగొండ

ప్రభుత్వ పాఠశాలల్లోనే గుణాత్మక విద్య అందుతుందని రేగొండ మండలం రామన్నగూడెం తండా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కామిడి సతీష్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ వనిత అన్నారు. గురువారం బడి బాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సతీష్ రెడ్డి మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతోందన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని కోరారు. ఉపాధ్యాయులు కుసుమ వెంకటేశ్వర్లు, కార్యదర్శి నవీన్ అంగన్వాడీ టీచర్ సరస్వతి, గ్రామస్తులు, జగన్‌నాయక్, వీర్‌నాయక్, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

9న గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి

- అభ్యర్థులు, అధికారులకు సమగ్ర అవగాహన తప్పనిసరి
- చిన్న పొరపాటుకు ఆస్కారం లేకుండా విధులు నిర్వర్తించాలి
- మొబైల్‌తోపాటు ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదు
- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి



ఈ నెల 9న జరగనున్న గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఈ నెల 9వ తేదీన నిర్వహించే టిజిపిఎస్సి, గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణపై రూట్ ఆఫీసర్స్, అబ్జర్వర్లు, ఇన్విజిలేటర్స్, చీఫ్ సూపరింటెండెంట్స్, ఫ్లయింగ్ స్క్వాడ్, పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. గ్రూప్ వన్ పరీక్ష నిర్వహణలో పాటించాల్సిన నియమ, నిబంధనలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. గ్రూప్-1 పరీక్షలో మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా ప్రశాంతంగా పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 17 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని, 4394 మంది అభ్యర్థులు గ్రూప్ వన్ ప్రిలిమ్స్ పరీక్షలు రాయనున్నారని తెలిపారు. గ్రూప్ వన్ పరీక్ష కోసం 5 రూట్లను ఏర్పాటు చేసి రూట్ల వారిగా ఐదుగుగురు రూట్ ఆఫీసర్లను, 5 ఫ్లయింగ్ స్క్వాడ్‌లను, 17 మంది సిఎస్‌లను 17 మంది అబ్జర్వర్లు, 160 మందికి ఒక బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లను, అలాగే ప్రతి పరీక్ష కేంద్రానికి ఇద్దరు చెకింగ్ అధికారులు, ఇద్దరు ఐడెంటిఫికేషన్ అధికారులు, ఇద్దరు పోలీస్ బయోమెట్రిక్ అధికారులు, బయోమెట్రిక్ అధికారులను నియమించినట్టు తెలిపారు. 9వ తేదీ ఉదయం 10:30గంటలకు పరీక్ష ప్రారంభం అవుతుందని, అభ్యర్థులు ఉదయం 9 గంటల వరకు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు. ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు. ప్రత్యేక అవసరాలున్న అభ్యర్థులకు గ్రౌండ్ ఫ్లోర్ కేటాయించాలని అన్నారు. చీఫ్ సూపరింటెండెంట్‌లు, అబ్జర్వర్‌లు, డిపార్ట్మెంట్ అధికారులు ఉదయం 6.30 గంటలకు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు. మొబైల్ ఫోన్లతో పాటు ఎలక్ట్రానిక్ వస్తువులు, కాలిక్యులేటర్లు, డిజిటల్ వాచ్‌లు, పేజర్లు పరీక్ష కేంద్రాల్లోకి అనుమతి లేదని అన్నారు. అభ్యర్థులు చెప్పులు మాత్రమే ధరించి పరీక్ష కేంద్రానికి రావాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాల పనితీరును పరిశీలించాలని అన్నారు. అత్యవసర మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తాగునీరు, నిరంతర విద్యుత్ సౌకర్యం కల్పించాలని అన్నారు. అనంతరం బయో మెట్రిక్ హాజరు ఏవిధంగా తీసుకోవాలనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో రీజియనల్ కోఆర్డినేటర్ శ్యాం సుందర్, పర్టికల్ డిఎస్పి నారాయణ, ఏఓ మహేష్ బాబు, పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెట్లు, అబ్జర్వర్లు, బయో మెట్రిక్ ఇన్విజిలేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

రెండు రోజులుగా మేడిగడ్డ వద్దే...

- పరీక్షల కోసం నిపుణుల బృందం శాంపిల్స్ సేకరణ

నవతెలంగాణ-మహదేవపూర్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుకు గల కారణాలను సిడబ్ల్యూపిఆర్‌సి బృందం రెండు రోజు లుగా మేడిగడ్డ బ్యారేజీను పరిశీలించి పరీక్షల కోసం అక్కడి శాంపిల్స్ సేకరి స్తుంది. పరిశీలనలో భాగంగా గురువారం బ్యారేజీలో దెబ్బతిన్న 19, 20, 21 పి ల్లర్లతో పాటు బ్యారేజీ అప్, డౌన్ స్ట్రీమ్‌లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ నేప థ్యంలో రాష్ట్ర ప్రభుత్వం బ్యారేజీలో జరిగిన లోపాలను అధ్యయనం చేయడానికి నిధులు మంజూరు చేసింది. ఇందులో భాగంగా బుధవారం నుండి శుక్రవారం వరకు మూడు రోజులపాటు జరిగే బ్యారేజీ లోపాల అధ్యయనంలో భాగంగా సిఎస్ఎంఆర్ఎస్, సిడబ్ల్యూపీఆర్సీ బృందం పూర్తిస్థాయిలో అధ్యయనం చేసేందుకు పలు రకాల పరీక్షల కోసం శాంపిల్స్‌ను సేకరిస్తూ బ్యారేజీ వద్ద జరుగుతున్న గ్రౌటింగ్, మరమ్మతు పనుల గురించి ఇంజినీరింగ్ అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులతో అడిగి వివరాలు తెలుసుకున్నారు. వారి వెంట స్థానిక ఇంజినీర్లు, సంస్థ కాంట్రాక్టర్లు, తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పరామర్శ

నవతెలంగాణ-చిట్యాల

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త బుర్ర వెంకటలక్ష్మి ఇటీవల మృతిచెందింది. గురువారం బాధిత కుటుంబాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పరామర్శించారు. 30 సంవత్సరాలుగా ఎమ్మెల్యే దిశానిర్దేశంతో మహిళ విభాగంలో సీనియర్ నాయకురాలుగా పనిచేసిన వెంకటలక్ష్మి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, జిల్లా కార్యదర్శి చిలకల రాయకొమురు, మాజీ జెడ్పీటీసీ ఓరం సమ్మన్న, చిట్యాల టౌన్ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్‌గౌడ్, మండల యూత్ అధ్యక్షులు అల్లకొండ కుమార్, బీసీ సెల్ మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, కోఆప్షన్ సభ్యులు ఎండి రాజ్‌మహమ్మద్, సర్పంచ్ మన్యం శ్రీనివాసరావు, టౌన్ యూత్ అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు..

మొగుళ్ళపల్లి :

ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన ఇస్సిపేట గ్రామానికి చెందిన పెంతల రాజయ్య, మండలకేంద్రానికి చెందిన బత్తిని నరసింహారాములు కుటుంబాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు గురువారం పరామర్శించారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట నాయకులు రాము, రఫీ,పున్నం చందర్ రావ్, ప్రకాష్ రావు,జయపాల్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, పరుషరాములు,మల్లారెడ్డి,నరసింహా రెడ్డి,తదితరులు ఉన్నారు.

వేటగాళ్ల వేషంలో అడవుల్లోకి ఇన్‌ఫార్మర్లు

ఏసు మృతికి పోలీసులే బాధ్యత వహించాలి

మావోయిస్టు పార్టీ ఏరియా కార్యదర్శి పేరుతో లేఖ విడుదల

నవతెలంగాణ వాజేడు/వెంకటాపురం

కొంగాల గుట్టలో జరిగిన బాంబు పేలుడు ఘటనలో ఏసు మృతికి పోలీసులే బాధ్యత వహించాలని మావోయిస్టు పార్టీ గురువారం లేఖ విడుదల చేసింది. ఇల్లందుల యేసు మృతికి తాము చింతిస్తున్నామని, ఆ కుటుంబానికి పార్టీ తరపున సానుభూతి తెలుపుతున్నామని లేఖలో పేర్కొన్నారు. వేటగాళ్ల వేషంలో పోలీసులే ఇన్‌ఫార్మర్లకు సెల్ ఫోన్లు ఇచ్చి, అడవుల్లోకి పంపుతున్నారని, ఇన్ఫార్మర్లు ఇచ్చిన సమాచారం తోనే తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్ పోలీసులు నిరంతరం కూంబింగ్ చేపడుతున్నారని మావోయిస్టు లేఖలో ఆరోపించారు. అందువల్లే తమ దళంపై దాడి చేశారని, ఈ దాడిలో సంతోష్ (సాగర్) మునిరామ్, లక్ష్మణ అమరులయ్యారని ఆవేదనచెందారు. తమ ఆత్మ రక్షణ కోసం ప్రజలు నిత్యం పనులు చేసుకుని స్థలాల్లో కాకుండా, ప్రజలు తిరగని ఎత్తైన కొండలపై ట్రాకులు ఏర్పాటు చేస్తున్నామని, ఈ విషయాన్ని అటవీ ప్రాంత పరిసర ప్రజలకు తెలిపామని, దీంతో ఎవరు కూడ అడవుల్లోకి రావట్లేదని, కూంబింగ్ నిర్వహించే దారుల్లో క్లియరెన్స్ కో సం కొంతమందిని పోలీసులే తమ సమాచారం కోసం అడవుల్లోకి పం పారని పేర్కొన్నారు. యేసుని కూడా పోలీసులే పంపారని, అతని మృతికి పోలీసులే బాధ్యత వహించాలని, పోలీసులు మావోస్టులపై వ్యూహాత్మక అడుగులు వేస్తున్నారని అన్నారు. అందువల్ల నిర్దయాత్మకమైన దాడిని కొనసాగిస్తున్నారని, మావోపార్టీ వాజేడు వెంకటాపురం కమిటీ కార్యదర్శి శాంత పేరుతో లేఖ విడుదల చేశారు.

అనుమానితులకు ఆశ్రమం ఇవ్వొద్దు : పోలీసులు

కొంగాల గ్రామంలో పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. కాలం చెల్లిన సిద్ధాంతాలతో అమాయక ప్రజల ప్రాణాలను పొట్టన పెట్టుకుంటున్న విప్లవ పార్టీలకు ఎవరు సహకరించొద్దని సూచించారు. వారివల్ల ప్రజలకు నష్టం తప్ప లాభం లేదని అన్నారు. బఎవరైనా అనుమానితులు, కొత్త వ్యక్తులు గ్రామ పరిసర ప్రాంతాల్లో సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొండా యి వైద్యాధికారి ప్రణీత్‌కుమార్ అన్నారు. గురువారం మండలం లోని మల్యాల, దొడ్ల కొత్తూరు గ్రామాల్లో వైద్య శిబిరం నిర్వ హించారు. ఇంటింటికి ఫీవర్ సర్వే చేసి వారికి మందులు పంపిణీ చేశారు. ఈ ఫీవర్ సర్వేలో లక్షణాలు ఉన్న వారికి మలేరియా, రక్తపూతలు పరీక్షలు నిర్వహించిర ఈ పరీక్షలో నిర్ధారణా అయిన వారికి తగు జాగ్రత్తలు సూచిం చారు. వచ్చే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, తాగునీరు, ఆహారంపై దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ భాస్కర్‌రావు, ఏఎన్ఎం సమ్మక్క, ఆశ కార్యకర్తలు జ్యోతి, సునిత పాల్గొన్నారు.



మళ్లీ... అదే తంతు..!



రోడ్డుపై ఇసుక లారీల పార్కింగ్ షూరు...

ఎస్పీ ఆదేశాలు బేఖాతర్

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటిడిఏ

ఏటూరునాగారం జాతీయ రహదారిపై ఇసుక లారీల పార్కింగ్ మళ్ళీ మొదలైంది. పోలిస్ శాఖ ఎన్నిసార్లు హెచ్చరించినా లారీ డ్రైవర్ల పని తీరు మారడం లేదు. ఇసుక క్వారీ నిర్వహకుల ధైర్యంతోనే లారీలను రోడ్డుపై పార్కింగ్ చేస్తున్నట్లు తెలిసింది. కొన్ని రోజుల క్రితం జిల్లా ఎస్పీ శబరిష్ ఇసుక క్వారీ నిర్వాహకులు, లారీ డ్రైవర్లను హెచ్చరించారు. అయినప్పటికీ ఇసుక లారీలను నడి రోడ్డుపై నిలిపివేసి లారీ డ్రైవర్లు వారి ఇష్టానుసారంగా తిరుగుతున్నారు. స్థానిక ఎస్సై కృష్ణ ప్రసాద్ లారీలకు కొన్ని రోజులు రుసుం విధించినా డ్రైవర్లకు పరిపాటిగా మారింది. కొద్ది నెలల క్రితం చాలామంది ప్రయాణికులు ఇసుక లారీలు ఢీకొని చనిపోయిన సంఘటనలు ఉన్నాయి. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ లారీ డ్రైవర్లను మందలించినప్పటికీ ఎలాంటి మార్పు రావడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పోలీసులు స్పందించి లారీలను సీజ్ చేయాలని, లేదంటే ప్రయాణికుల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని పలువురు పేర్కొంటున్నారు.

బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి : ఏటీడీఓ దేశిరాం

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ



బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని ఐటీడీఏ ఏటీడీఓ దేశిరాం అన్నారు. జూన్ 6 నుండి 19 వరకు బడి బాట కార్యక్రమంలో భాగంగా గురువారం మండల కేంద్రంలోని తాళ్లగడ్డ ఆశ్రమ బాలికల పాఠశాల నుంచి మొదటి రోజు బడిబాట ర్యాలీ నిర్వహించారు. ఐటీడీఏ ద్వారా గిరిజన ఆశ్రమ పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలల్లో చదువుకునేందుకు గిరిజన పిల్లలను చేర్పించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లోని గిరిజన ప్రజలు వారి పిల్లలను ఆశ్రమ పాఠశాలల్లో చేర్పించి వారి బంగారు భవిష్యత్‌కు బాటలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రేవతి, హెచ్‌డబ్ల్యూఓ శ్రీలత, ఉపాధ్యాయులు ఉషారాణి, చెంచయ్య, స్రవంతి, శ్యామలత, నిర్మల, అర్చన, తులసి, సాంబయ్య, అరుణప్రభ పాల్గొన్నారు.

జనసేన పార్టీ విజయోత్సవ సంబురాలు

నవతెలంగాణ-మహాదేవపూర్

జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సారథ్యంలో ఏపీ ఎన్నికల్లో గెలిచిన సందర్భంగా పార్టీ మంథని నియోజక వర్గం మహాదేవపూర్ మండల అధ్యక్షులు కాల్వ రాజశేఖర్ ఆధ్వర్యంలో గురువారం విజయోత్సవ సంబురాలు జరిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి శేషాద్వాల రాజేష్, మండల ఉపాధ్యక్షులు పోలోజ్ అవినాష్, సోషల్ మీడియా ఇన్‌చార్జి బుర్రి రాకేష్, నారా రవికాంత్, చిర్ర రాకేష్, రాంశెట్టి రాకేష్, జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్య

నవతెలంగాణ-గణపురం

మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన వైనాల కొమరమ్మ (65) అనారోగ్యంతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. ఎస్సై మచ్చ సాంబమూర్తి తెలిపిన వివరాల ప్రకారం కొమురమ్మకు పక్షవాతం రాగా 5 సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతూ ఉండేది. ఈ క్రమంలో మనస్థాపానికి గురై రెండు రోజుల క్రితం పురుగుల మందు తాగగా కుటుంబ సభ్యులు ములుగు సామాజిక ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఎంజీఎంకు తరలించారు. అక్కడ కొమరమ్మ చికిత్స పొందుతూ గురువారం మృతిచెందింది. మృతురాలి భర్త సాంబయ్య ఫిర్యాదు మేరకు ఎంజీఎంలో పోస్టుమార్టం చేయించి కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు.

'అధికారిపై చర్యలు తీసుకోవాలి'

నవతెలంగాణ-గోవిందరావుపేట

స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గద్దల రాజు భూమి లేకుండానే 9 ఎకరాలకు అక్రమంగా పట్టా పొంది రైతుబంధు అనుభవిస్తున్నాడని, చర్యలు తీసుకోవాలని చల్వాయి గ్రామానికి చెందిన జోగు సతీష్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కర్ల పెల్లి శివారులో 175 సర్వే నెంబర్‌లో ఆయన తల్లి చిలకమ్మా పేరుమీద 2018లో ఐదు ఎకరాలు, లక్నవరం శివారు 556 సర్వే నెంబర్లు నాలుగు ఎకరాలు పట్టా పొంది ఇప్పటివరకు సుమారు నాలుగు లక్షల రూపాయలకు పైగా ప్రభుత్వ సొమ్మును అక్రమంగా కాజేశాడని అన్నారు. తాను పలుమార్లు సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసుకోగా వివరాలు బయటకు వచ్చాయని అన్నారు. సెంటు భూమి కూడా లేని రాజు తన తల్లి పేరు మీద ఎలా 9 ఎకరాలు పట్టా చేయించుకున్నారని ప్రశ్నించారు. ఇదేవ విషయమై ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్నా చర్యలు చేపట్టకపోవడం విచారకరమని అన్నారు. ఇప్పటికైనా సతరు అధికారిపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

పక్కాగా గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణ

- వానాకాలం పంటకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలి
- నకిలీ విత్తనాల విక్రయాల పట్ల చర్యలు
- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

నవతెలంగాణ-భూపాలపల్లి/ములుగు





జూన్ 9న జరుగనున్న గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష పక్కాగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. గురువారం హైదరాబాద్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతి కుమారి మాట్లాడుతూ... స్ట్రాంగ్ రూం నుండి గ్రూప్1 పరీక్షా కేంద్రాలకు ప్రశ్నా పత్రాలు, తిరిగి పరీక్షా కేంద్రం నుండి జవాబు పత్రాలు రిసెప్షన్ సెంటర్‌కు పోలీస్ ఎస్కార్ట్ భద్రత మధ్య తరలించాలని అన్నారు. రేపు జిల్లాలకు ముఖ్యమైన సామాగ్రి, ప్రశ్న పత్రాలు చేరుకుంటాయని, వాటిని భద్రపరిచేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష కేంద్రం పరిసరాలల్లో 144 సెక్షన్ అమలు చేయాలని అన్నారు. వానాకాలం పంట సీజన్ ప్రారంభమవుతుందని, రైతులకు అవసరమైన అన్ని రకాల విత్తనాలు, ఎరువుల స్టాక్ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని, పంపిణీలో ఎక్కడా ఇబ్బందులు రాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు. వ్యవసాయశాఖ, పోలీస్ అధికారులు సమన్వయంతో పని చేస్తూ నకిలీ విత్తనాలను అరికట్టాలన్నారు. నకిలి విత్తనాలు విక్రయిస్తున్న వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులు ప్రభుత్వం గుర్తించిన లైసెన్స్ కలిగిన విత్తన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలని, బిల్లు రశీదు తీసుకోవాలని అన్నారు. రైతులకు అవసరమయ్యే పచ్చి రొట్ట విత్తనాలు సైతం అందుబాటులో ఉంచాలని అన్నారు. వరి సన్న రకాల విత్తనాల స్టాక్ లు, పత్తి విత్తనాలను అధికంగా ఉంచాలని తెలిపారు. అనంతరం వేసవికాలంలో తాగు నీటి ఎద్దడికి చేపట్టిన చర్యల గురించి వివరించారు. జిల్లా వ్యాప్తంగా మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరాపై సర్వే నిర్వహించి నివేదికలు సమర్పించాలని సూచించారు. సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడకానికి ప్రత్యామ్నాయంగా బట్ట సంచుల వినియోగాన్ని ప్రోత్సహించాలన్నారు. పాఠశాలలు పునః ప్రారంభానికి ముందే ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫామ్స్ అందజేయాలని ఆదేశించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. పకడ్బందీగా గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష ఏర్పాట్లు నిర్వహించాలని, రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 897 పరీక్ష కేంద్రాల్లో 4లక్షల3 వేలకు పైగా అభ్యర్థులు ప్రిలిమ్స్ పరీక్ష రాయడం జరుగుతుందని అన్నారు. ఉదయం 9 గంటల నుండి పరీక్షా కేంద్రాల లోనికి అభ్యర్థులను అనుమతించాలన్నారు. అనంతరం వ్యవసాయ, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ జిల్లాలో పంటల సాగుకు రైతులు సిద్ధం అవుతున్నారని విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేపట్టనున్నందున నకిలీ విత్తనాలు అరికట్టేందుకు టాస్క్ ఫోర్స్ అధికారులు నిరంతర తనిఖీలు చేయాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా లైసెన్స్ కలిగిన 315 విత్తన, ఎరువుల దుకాణాలున్నాయని, అట్టి లైసెన్స్ కలిగిన దుకణాల్లోశ్రీశీ విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. వ్యాపారులు తప్పని సరిగా స్టాకు రిజిస్టర్ నిర్వహించేలా పర్యవేక్షించాలన్నారు. విత్తనాల కృత్రిమ కొరత సృష్టించినా, బ్లాక్ మార్కెట్ చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో మిషన్ భగీరథ వివరాలను పరిశీలించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, డీపీఓ నారాయణ రావు, డీఆర్డీఓ నరేష్, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ నిర్మల పాల్గొన్నారు.

అలాగే ములుగు జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పాల్గొని మాట్లాడారు. ఆమె వెంట జిల్లా వ్యవసాయ అధికారి విజయ చంద్ర, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా గ్రామీణ అభివద్ధి అధికారి శ్రీనివాస్ కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మల్హార్‌లో కానరాని బడిబాట ?

- 12 నుంచి పాఠశాలలు ప్రారంభం
- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోన్న విద్యాశాఖ
- ఆందోళనలో విద్యార్థులు,తల్లిదండ్రులు

నవతెలంగాణ-మల్హార్‌రావు



బడి-ఈడు పిల్లలను గుర్తించి బడిలో చేర్పించేందుకు ప్రభుత్వం బడిబాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇంగ్లీష్ మీడియం విద్యాబోధనపై ప్రజల్లో అవగాహన కల్పించి బడి బయట పిల్లల్ని బడిలో చేర్చే విధంగా చర్యలు చేపట్టాలని ఈ నెల 6 నుంచి 19 వరకు కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించింది. మల్హార్‌రావు మండలంలో మొదటి రోజు గురువారం నామమాత్రంగానే తప్పా ఎక్కడ ఈ కార్యక్రమాన్ని నిర్వహికచకపోవడం విమర్శలకు తావిస్తోంది. బడిబాట నిర్వహించాల్సిన మండల విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఏటా ఒక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మూతపడటం పరిపాటిగా మారింది. దీంతో ప్రయివేటు పాఠశాలల్లో చదివియ్యలేని నిరుపేద విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు. ఇందుకు తోడుగా పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు సైతం పాఠశాలలకు ఇంకా చేరలేదు.ఈ నేల 12 నుంచి పాఠశాలలు ప్రారంభం కానున్నాయి. ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వాల్ పోస్టర్లు, కరపత్రాలు ముద్రించి గ్రామాల్లో పంచుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న మౌలిక వసతులు, నాణ్యమైన విద్యపై అవగాహన చేయాలి. కానీ, మండలంలో ఐదు జిల్లా పరిషత్,ఒక మోడల్ పాటశాల, ఒక కస్తూర్బా ఆశ్రమ పాఠశాల,24 ప్రాథమిక పాఠశాలల్లో ఎక్కడ కానరాలేదు.

బడిబాట లక్ష్యాలు ఇవిగో..

బడీడు పిల్లలను గుర్తించి సమీప పాఠశాలల్లో నమోదు చేయడం. ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు పెంచడం, గుణాత్మక విద్యను అంధించడం. సమాఖ్య మహిళ సంఘాలు, అమ్మ ఆదర్శ కమిటీలు, సమాజ బాగస్వామ్యంతో పాఠశాలలను బలోపేతం చేయడం. అంగన్‌వాడి కేంద్రాల్లో ఐదేళ్ల పిల్లలను గుర్తించి సమీప పాఠశాలల్లో చేర్పించడం. విలేజీ ఎడ్యుకేషన్ రిజిస్టర్ అప్‌డెట్ చేయడం. 5 నుంచి 7వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులను ఉన్నత తరగతుల్లో చేర్పచడం. తక్కువ విద్యార్థులు నమోదు ఉన్న పాఠశాలల్లో ప్రత్యేక ప్రణాళిక ద్వారా తల్లిదండ్రుల బాగస్వామ్యంతో నమోదు పెంచడం. బడిడు పిల్లలను గుర్తించి వయసుకు తగిన తరగతిలో నమోదు చేయడం. బాలిక విద్యా ప్రాముఖ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారిని పాఠశాలల్లో చేర్పించడం.

రోజు వారీ కార్యక్రమాలు ఇలా..

బడిబాట ప్రారంభం 6 నుంచి 11వ తేది వరకు అన్ని గ్రామాల్లో అవాస ప్రాంతాల్లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ సభ్యుల ఇంటింటా ప్రచారం, ర్యాలీలు, బ్యానర్లు, పోస్టర్లు, కరపత్రాలు పంపిణీ, బడిడు పిల్లల్ని బడిలో చేర్పించడం, ప్రత్యేక అవసరాలున్న పిల్లల్ని గుర్తించి వారిని భవిత కేంద్రాల్లో చేర్పించాలి. 12న పాఠశాలలు పున ప్రారంభం నేపథ్యంలో పాఠశాలలను మామిడి తోరణాలు, ముగ్గులతో అలంకరించి పండుగ వాతావరణం కల్పించడం. విద్యార్థులకు, తల్లిదండ్రులకు స్వాగతం పలకడం. 13న విద్యార్థులకు అక్షరాస్యత, విద్యార్థుల అభ్యసన, సామర్థ్యాన్ని పెంపొందించెందుకు నిర్వహించే తొలిమెట్టు కార్యక్రమంపై తల్లిదండ్రులకు అవగాహన. 14న బాలసభ, పాఠశాల స్థాయిలో పిల్లల కమిటీలు, క్లబ్‌లు ఏర్పాటు. 15న ప్రత్యేక అవసరాల పిల్లలను గుర్తించి వారిని భవిత కేంద్రాల్లో చేర్పించడం.బాల కార్మికులు లేరని నిర్ధారించుకోవడం. 16న పాఠశాలల్లో ఆంగ్లమాద్యమంపై విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అవగాన కల్పించడం.19న పదోవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులను పాఠశాలలకు ఆహ్వానించి ఉన్నత విద్య, వారి భవిష్యత్‌పై అవగాన కార్యక్రమాలు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన చదువులో, క్రీడల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంది.